




www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి గురువారం 20-04-2023 సంపుటి : 04 సంచిక : 203 పేజీలు : 4 వెల : రూ 3-00


# ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా భారత్

**142.86 కోట్ల జనాభాతో అగ్రభాగంలో మనం**
**చైనాను మించి ముందు వరసలో నిలిచాం**
**ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక వెల్లడి**



న్యూఢిల్లీ,ఏప్రిల్19: ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా భారత దేశం రికార్డు సృష్టించింది. జనాభా విషయంలో చైనాను వెనుకకు నెట్టింది. చైనా జనాభా 142.57 కోట్లు కాగా, భారత దేశ జనాభా 142.86 కోట్లు. ఐక్యరాజ్య సమితి బుధవారం విడుదల చేసిన నివేదిక ఈ వివరాలను వెల్లడించింది. వివిధ దేశాల జనాభా సమాచారాన్ని ఐక్యరాజ్యసమితి 1950 నుంచి సేకరిస్తోంది. అత్యధిక జనాభాగల దేశాల జాబితాలో ప్రథమ స్థానంలో భారత దేశం నిలవడం ఇదే మొదటిసారి. చైనా జనాభా 1960 తర్వాత మొదటిసారి గత ఏడాది తగ్గింది. 1960లో అప్పటి మావో జెడాంగ్ ప్రభుత్వ వ్యవసాయ విధానాల వల్ల విపత్తు సంభవించింది. ఫలితంగా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. భవిష్యత్తులో కూడా చైనా జనాభా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. జననాల రేటు తగ్గడం, ప్రస్తుత ఉద్యోగ, కార్మిక వర్గంలో అధిక వయసుగలవారు ఉండటం వంటి కారణాల వల్ల జనాభా తగ్గవచ్చు. జననాల రేటును పెంచేందుకు చైనాలోని వివిధ రాష్ట్రాలు ప్రణాళికలను ప్రకటిస్తున్నాయి. అయినప్పటికీ సత్ఫలితాలు రావడం లేదు. ఇదిలావుండగా, భారత దేశంలో 2011 నుంచి జనాభా లెక్కల సేకరణ జరగలేదు. దేశ జనాభా గురించి అధికారిక లెక్కలు లేవు. దశాబ్దానికి ఒకసారి జనాభా లెక్కలను సేకరించవలసి ఉంది. షెడ్యూలు ప్రకారం 2021లో జనాభా లెక్కల సేకరణ జరగవలసి ఉన్నప్పటికీ, కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఆ ప్రక్రియ వాయిదా పడింది. ఈ క్రమంలో ఐక్యరాజ్య సమితి స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ 2023 పేరుతో జనాభా లెక్కలను విడుదల చేసింది. అందులో ప్రపంచంలోని అన్ని దేశాలకంటే భారతదేశ జనాభానే ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. జనాభాలో చైనాను దాటిన భారత్.. అత్యధిక జనాభా కలిగిన దేశంగా అగ్రభాగాన నిల్చింది. ప్రస్తుతం చైనా జనాభా 142.57 కోట్లు ఉంటే.. భారత్ జనాభా 142.86 కోట్లకు చేరుకుంది. అయితే, భారత్.. చైనా జనాభాను ఎప్పుడు దాటిందో మాత్రం స్పష్టం చేయలేదు. ఐక్యరాజ్య సమితి బుధవారం విడుదల చేసిన లెక్కల్లో.. ఈ ఏడాది మధ్యలోనే 29 లక్షల జనాభాతో భారత్ చైనాను అధిగమించినట్లు తెలిపింది. అయితే, గతంలో ఎన్నడూ భారత్ చైనా జనాభాను అధిగమించలేదు. జనాభా పరంగా భారత్, చైనా దేశాల తర్వాత 340 మిలియన్ల జనాభాతో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా మూడో స్థానంలో నిలిచినట్లు ఐక్యరాజ్య సమితి నివేదికలో వెల్లడించింది.

# ఇక విశాఖ నుంచే పాలన

**సెప్టెంబర్ నుంచి కాపురం పెడతా**
**ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక దృష్టి**
**రూ.4,361 కోట్ల వ్యయంతో మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు**
**తోడేళ్లంతా ఒక్కటై చీకటి యుద్ధం చేస్తున్నాయి**
**మీ బిడ్డ ఒక్కడే మీ పక్షనా పోరాడుతున్నాడు**
**శ్రీకాకుళం పర్యటనలో విపక్షాలపై జగన్ విసుర్లు**



శ్రీకాకుళం,ఏప్రిల్19, సెప్టెంబర్ నుంచి విశాఖపట్టణం నుంచే పాలన ప్రారంభించనున్నట్టు ఏపీ సీఎం జగన్ కీలక ప్రకటన చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టుకు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. రూ.4,361 కోట్ల వ్యయంతో గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణం జరగ నుంది. అలాగే ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్.. హిరమండలం వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జగన్ మాట్లాడుతూ.. విశాఖలో సెప్టెంబర్ నుంచి కాపురం పెడతామన్నారు. వికేంద్రీకరణలో భాగంగా విశాఖలోనే బస చేస్తామ న్నారు. విశాఖలో పరిపాలనా రాజ ధాని ఏర్పాటు చేస్తామని జగన్ వెల్లడి ంచారు. వికేంద్రీకరణలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనేదే తన తపన అని జగన్ చెప్పుకొచ్చారు. పెత్తందార్లకు, పేదల పక్షాన ఉన్నవారికి మధ్య యుద్ధం జరుగుతోందన్నారు. ఇంకా జగన్ మాట్లాడుతూ.. 'మీ బిడ్డ ఒక్కడే ఒకవైపు ఉన్నాడు. మిగతా వారం దరూ ఏకమవుతున్నారు. అందరూ ఏకమై చీకటి యుద్ధం చేస్తున్నారు. ఒకే అబద్ధాన్ని పదేపదే చెబుతూ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. మూలపేట పోర్టు అభివృద్ధికి మూలస్తంభం. రాబోయే రోజుల్లో శ్రీకాకుళం ముఖచిత్రం మారుతు ంది. మూలపేట పోర్టు 100 బిలియన్ల సామర్థ్యానికి చేరుతుంది. మూలపేట పోర్టుతో 35 వేల మందికి ఉపాధి అవకాశం ఉంది. మూలపేట పోర్టుతో మరో 2 ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల వారికి ఆమోద్యయోగ్యమైన నగరం విశాఖ అని, అందుకే విశాఖను రాజధానిగా చేశామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పెత్తందారులకు.. పేదల పక్షాన నిల బడ్డ తనకు మధ్య యుద్ధం జరుగు తోందన్నారు.. ప్రజలంతా ఈ యుద్ధంలో తనకు అండగా ఉండాల ని కోరారు. మీ బిడ్డ ప్రతి ఇంటికీ లబ్ది చేకూరేలా పని చేస్తున్నా డు... మీకు లబ్ది చేకూరిందని నమ్మితేనే నాకు ఓటేసి ఆశీర్వదించం డని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలి అభ్యర్థిగా దువ్వాడ శ్రీనివాస్ ను సిఎం జగన్ ప్రకటించారు. తోడేళ్లంతా ఏకమై చీకటి యుద్ధం చేస్తున్నాయన్నారు జగన్. జిల్లా పర్య టనలో నాలుగు కీలక ప్రాజెక్టులకు సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. 46 నెలల్లో ఉత్తరాంధ్ర అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. మరో చెన్నై, ముంబైలా మారనున్న శ్రీకాకుళం జిల్లా మారనుందని సీఎం జగన్ పేర్కొన్నారు. మే 3న భోగాపురం ఎయిర్‌పోర్టు, అదానీ సెంటర్లకు శంకుస్థాపన చేయను న్నట్లు తెలిపారు.

# మార్గదర్శి బ్రాంచ్‌లలో సీఐడీ విస్తృత సోదాలు..

**కీలక పత్రాలు స్వాధీనం**




అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా మార్గదర్శి బ్రాంచ్ లలో సీఐడీ విస్తృత సోదాలునిర్వహిస్తోంది. 7 జిల్లాల్లో మార్గదర్శి బ్రాంచిలలో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం, నరసరావుపేట, ఏలూరు, అనంతపురం మార్గదర్శి బ్రాంచ్‌లలో సోదాలు జరుగుతున్నాయి. మార్గదర్శి చిట్ ఫండ్ లిమిటెడ్ అక్రమాలు, నిధుల దారి మళ్లింపుపై సీఐడీ విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఏ1 గా మార్గదర్శి చైర్మన్ రామోజీరావు, ఏ2గా ఎండీ శైలజ కిరణ్ ఉన్నారు. మార్గదర్శి అక్రమాలపై ఇప్పటికే రామోజీరావు, శైలజ కిరణ్‌లన సీఐడీ విచారించింది. ఈ విచారణలో వెలుగుచూసిన అక్రమాల ఆధారంగా సీఐడీ మరోమారు మార్గదర్శి కార్యాలయాల్లో సోదాలు చేపట్టింది. గతంలోను తనిఖీలునిర్వహించి కీలక పత్రాలు స్వాధీనం చేసుకుంది. కాగా.. డిపాజిటర్లకు చేసిన చెల్లింపుల్లో ఏమైనా రహస్యం దాగుందా అని మార్గదర్శి ఫైనాన్షియర్స్‌ను సుప్రీంకోర్టు ప్రశ్నించించిన విషయం తెలిసిందే. అలాంటిదేమీ లేని పక్షంలో ఆయా వివరాలు పూర్తిగా కోర్టుకు అందజేయాలని ఆదేశించింది. మార్గదర్శి ఫైనాన్షియర్స్‌పై మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జేబీ పార్డీవాలాలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారించింది.

# ఏపీ వాసులకు అలర్ట్

**ఆ ప్రాంతాల్లో తీవ్ర వడగాడ్పులు**



అమరావతి: రాష్ట్రంలోని 29 మండలాల్లో మంగళవారం తీవ్రమైన వడగాడ్పులు, అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. అత్యధికంగా అనకాపల్లి జిల్లాలో 17 మండలాల్లో వడగాడ్పులు వీచాయని చెప్పారు. కాకినాడ జిల్లాలో 2, కృష్ణా 1, నంద్యాల 2, విశాఖ 2, విజయనగరం 2, వైఎస్సార్ జిల్లాలో 3 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీచినట్లు పేర్కొన్నారు. మరో 110 మండలాల్లో వడగాడ్పుల తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. వైఎస్సార్ జిల్లా కడప పట్టణంలో 44.7, నంద్యాల జిల్లా ఆత్మకూరు, గోస్పాడులో 44.5, అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం, కర్నూలు జిల్లా మంత్రాలయం, పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం బుధవారం 98 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని అంబేద్కర్ తెలిపారు.

# ఏపీలో స్కూళ్లకు ఎన్ని రోజులు వేసవి సెలవులంటే.? ఈసారి ముందుగానే.!!

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 1-9 తరగతుల విద్యార్థులకు జగన్ సర్కార్ ఏప్రిల్ 30 నుంచి వేసవి సెలవులను ప్రకటించనున్నట్లు సమాచారం. వీరికి ఈ నెల 27వ తేదీతో పరీక్షలు ముగియనుండగా.. మరో రెండు రోజులు ఫలితాలు వెల్లడి, పేరెంట్స్ మీటింగ్స్ మొదలైనవి ఉంటాయి. అవి పూర్తి కాగానే వేసవి సెలవులను ప్రకటించనున్నారని ఈ నెల 30 నుంచి స్కూల్స్‌కు సెలవులు ఇచ్చే అవకాశం ఉందని పాఠశాల విద్యాశాఖ ద్వారా అనధికారికంగా తెలిసింది. అయితే ప్రస్తుతం రాష్ట్రమంతటా పగటి ఉష్ణోగ్రతలు అధికం అవుతుండటంతో.. ఈ సెలవులు షెడ్యూల్ కాస్త ముందుకు జరిగే ఛాన్స్ ఉందట. కాగా, 2023-24 విద్యా సంవత్సరానికి గానూ స్కూల్స్ మళ్లీ తిరిగి జూన్ 12 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈసారి ఏపీ విద్యార్థులకు సుమారు 45 రోజుల పాటు వేసవి సెలవులు ఇవ్వనున్నారు.

# పేదలందరికీ ఇళ్ల పథకం వర్తింపు

**త్వరితగగతిన నిర్మాణాలు పూర్తి చేయాలి**
**అడ్డంకులను అధిగమించి ముందుకు సాగాలి**
**అధికారులతో సమీక్షించిన మంత్రి దాడిశెట్టి రాజా**




కాకినాడ,ఏప్రిల్19: నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకం కింద తుని నియోజకవర్గం లో చేపట్టిన గృహ నిర్మాణ పనుల ను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అధికారులను ఆదేశించారు. లబ్దిదారులు గృహ నిర్మాణానికి చొరవ చూపని చోట్ల అందుకు గల కారణాలను విశ్లేషించి, అవరోధా లను, సంశయాలను తొలగించాలని అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి దాడిశెట్టి రాజా, జిల్లా కలెక్టరు డా కృతికా శుక్లా, జాయింట్ కలెక్టరు ఎన్ ఇలక్కియ హౌసింగ్, రెవెన్యూ, డ్వామా, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులతో కలిసి తుని నియోజకవర్గ పరిధిలో గృహ నిర్మాణాలు, ఉపాధి హామీ పథకం, జల్ జీవన్ మిషన్ తదితర పథకాల క్రింద చేపట్టిన వివిధ అభి వృద్ధి పనుల పురోగతిని సమీక్షిం చారు. ఈ సందర్భంగా కోటనం దూరు, తుని, తేటగుంట, తొండ ంగి, ఏవి నగరం లేఔట్లో అవసర మైన అప్రోచ్, ఇంటర్నల్ రోడ్లు, లెవెలింగ్, స్టోన్ ఎ÷-లాం టేషన్ పనులపై ఆయన నిశితంగా సమీ క్షించి, వాటిని ముమ్మరం చేసేందుకు కార్యాచరణను, ఎదురౌ వుతున్న చిన్న చిన్నసమస్యలను అధిగమిం చేందుకు పరిష్కారాలను అధికారు లకు సూచనలు జారీ చేశారు. , అందరూ ఇళ్ల నిర్మాణా లు సత్వరం చేపట్టేలా చైతన్య పరచా లని మంత్రి రాజా అధికారులను కోరారు. పేద ప్రజలందరికీ గృహ కల్పన లక్ష్యం నెరవేర్చే దిశగా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని, ఇందుకు హౌసింగ్, రెవిన్యూ ఇతర ఇంజనీరింగ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ప్రస్తుత సీజన్ గృహ నిర్మాణానికి అత్యంత అనువైన సమయని, పనులు ముమ్మరంగా నిర్వహించా లని సూచించారు. జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ సమీక్షలో మంత్రి సూచించిన అంశాలపై ఆయా శాఖలు సమన్వ యంతో త్వరితగతిన చర్యలు చేపట్టి సకాల ంలో లక్ష్యాలను పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ బి సుధాకర్ పట్నాయక్, పెద్దాపురం ఆర్డీవో జే సీతారామరావు, ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్ఈ ఎం.శ్రీనివాసు, డ్వామా వీడీ ఎ.వెంకటలక్ష్మి, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎం.శ్రీనివాసు, తుని కమిష నర్ ప్రసాద్ రాజు, తుని నియోజ కవర్గ మండలాల తహశీల్దార్లు, ఎంపీడీ వోలు, హౌసింగ్, ఆర్డబ్ల్యూ ఎస్, పంచా యతీరాజ్ శాఖల ఇంజనీ రింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

**వైద్యారోగ్యశాఖ కీలక ప్రకటన**

అమరావతి: ఏపీలో ఉద్యోగులకు మేలు కలిగేలా వైద్య ఆరోగ్యశాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగుల హెల్త్ స్కీమ్‌లోకి అదనంగా 46 రకాల క్యాన్సర్ చికిత్సలను శాశ్వతంగా చేరుస్తూ వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. ఇక, ప్రతీ ఏటా రెన్యువల్ చేయాల్సిన అవసరం లేకుండా శాశ్వతంగా 46 రకాల క్యాన్సర్ చికిత్సలు అందేలా ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, రెగ్యులర్ ఉద్యోగులతో పాటు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఈ చికిత్సలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవోకు ఆదేశించారు.

# శ్రీకాకుళంలో సిఎం జగన్ పర్యటన

**మూలపేట పోర్టు పనులకు భూమి పూజ**
**ఘనంగా స్వాగతించిన మంత్రులు, అధికారులు**

శ్రీకాకుళం,ఏప్రిల్19 జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం జగన్ శంకుస్థాపనలు చేశారు. సంతబొమ్మాళి మండలం లో రూ.4, 362 కోట్లతో మూలపేట పోర్టు పనులకు భూమి పూజ చేసిన సీఎం వైయస్.జగన్. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసా దరావు, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. అంతకుమ ుందు సిఎం జగన్‌కు స్థానిక నేతలు, మంత్రులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.



# సంపాదకీయం

గురువారం 20-04-2023

## తెరపైకి రెండో రాజధాని... సాధ్యమేనా

హైదరాబాద్ విశ్వనగరం దిశగా పరుగులు పెడుతోంది. మహానగరం దినదినాభివృద్ధి చెందుతూ మరింత విస్తరిస్తోంది. ఆకాశాన్నంటేలా ఎత్తైన భవనాలతో వెలుగు జిలుగులు వెదజల్లుతోంది. హైటెక్ సిటీ అంతర్జాతీయ ఖ్యాతి గడిస్తోంది. ప్రపంచంలోని ప్రఖ్యాత సంస్థలు ఇక్కడ కార్యాలయాలు నెలకొల్పుతున్నాయి. సైబర్ సిటీలో భాగస్వామ్యం అవుతున్నాయి. ఎకరా ధర ఏకంగా వంద కోట్లు పలుకుతోంది. ఒక్కో లగ్జరీ ఫ్లాట్ రూ. 20కోట్లకు పైనే ఉంది. అటు రాష్ట్ర రాజధానిగా.. తెలంగాణకు గుండెకాయగా మారింది మహానగరం. తెలంగాణ జనాభాలో దాదాపు పావువంతు ఇక్కడే నివాసం ఉంటున్నారు. కోటికిపైగా జనాభాతో నగరం కిటకిటలాడుతోంది. అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రో రైల్ తదితర సౌకర్యాలతో దేశంలోని మిగతా మెట్రో నగరాలతో భాగ్యనగరం పోటీ పడుతోంది. దేశరాజధాని ఢిల్లీకి ధీటుగా హైదరాబాద్ దూసుకెళ్తోంది. భవిష్యత్ లో అన్ని నగరాల కంటే ముందు వరుసలో నిలుస్తుందనే అంచనాలు ఉన్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ రెండో రాజధాని అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నడుస్తున్న సమయంలో దానికి అడ్డుకట్ట వేసే ఉద్దేశంతో అప్పట్లో హైదరాబాద్‌ని రెండో రాజధాని చేయాలని, ఇది అంబేద్కర్ ఆశయం అని ప్రచారం చేశారు. అట్లాగే మొన్న నెక్లెస్ రోడ్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ ఆయన మనవడు ప్రకాశ్ యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ హైదరాబాద్ రెండో రాజధానిగా చేయాలనేది అంబేద్కర్ అభిమతం అని ప్రకటించారు. ఇప్పుడు ఈ ప్రసంగాన్ని దృష్టిలో పెట్టుకొని కొందరు హైదరాబాద్‌ని రెండో రాజధాని చేయాలని నినదించే అవకాశమున్నది70 ఏండ్ల కింద అంబేద్కర్ ఈ ప్రతిపాదన చేసిన తర్వాత సమాజంలో చాలా మార్పులు జరిగినాయి. వాటిని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. హైదరాబాద్‌ని రెండో రాజధానిగా చేసినట్లయితే దక్షిణాది వారికి దగ్గరగా ఉంటుందనేది ఒక అంశం. అట్లాగే హైదరాబాద్, సికింద్రాబాద్‌ల్లో ఇప్పటికే ఢిల్లీ కన్నా మెరుగైన రెడీమేడ్ బిల్డింగ్స్ ఉన్నాయి. మీదు మిక్కిలి చవకగా కూడా దొరుకుతున్నాయి. ఒక్క పార్లమెంటు కట్టుకుంటే సరిపోతుంది. అని అంబేద్కర్ ఆనాడు అభిప్రాయపడ్డారు. ఫ్లయిట్ కనెక్టివిటీ పెరిగిన తర్వాత దూరం అనేది పెద్ద సమస్య కాదు. అట్లాగే అటు చండీఘడ్ నుంచి ఇటు కలకత్తా వరకు హైదరాబాద్ దూరమే అవుతుంది. ప్రధానమైన విషయమేమిటంటే అంబేద్కర్ ఈ ప్రతిపాదన చేసిన 1955లో హైదరాబాద్‌లో నిజంగానే కొన్ని లక్షల ఎకరాల 'సర్ఫేఖాస్' భూములు హైదరాబాద్ పరిపాలనా విభాగానికి అందుబాటులో ఉండేవి. బొల్లారం ప్రాంతం నిర్మానుష్యంగా ఉండేది. ఇప్పుడు హైదరాబాద్‌లో అడుగు భూమి కొనాలన్నా వేల రూపాయలు వెచ్చించాల్సి వస్తున్నది. అట్లాగే బొల్లారం స్థలం మిలిటరీకే సరిపోవడం లేదు.బొల్లారం మిలిటరీ స్థలంలో జాతీయ రహదారి నిర్మించేందుకు జాగా కేటాయించాలని డిమాండ్ చేస్తే దానికి వందల కొర్రీలు వేసి కేంద్ర ప్రభుత్వం, ఇండియన్ మిలిటరీ అడ్డుకుంటున్నది. అట్లాంటి సమయంలో రాజధానికి అవసరమైన ఖాళీ జాగా దొరికే పరిస్థితి లేదు. దీనికి తోడు ప్రపంచంలోనే అత్యధిక కాలుష్య రాజధానిగా ఢిల్లీకి పేరున్నది. ఆ కాలుష్య కాసారాన్ని ఇప్పటికే సతమతమైతున్న హైదరాబాద్‌పై రుద్దుతామంటే కష్టమే! ఎందుకంటే హైదరాబాద్ రెండో రాజధాని అయినట్లయితే వాహనాల సంఖ్య కూడా పెరుగుతుంది. పెరిగిన వాహనాలకు తగ్గట్టుగా రోడ్లు వేయడానికి వీలు లేకపోవడంతో కాలుష్యం పెరిగి పోతుంది. ం ఇది ఆచరణకు నోచుకునేది కష్టమనే భావనతోనే ఆనాడు ఈ ప్రతిపాదనను విరమించుకున్నారు. అట్లాంటిది ఇప్పుడు మళ్ళీ కొత్తగా తెరమీదికి వచ్చింది. 1955లో "థాట్స్ ఆన్ లింగ్విస్టిక్ స్టేట్స్' అనే పుస్తకంలో దేశానికి రెండో రాజధాని అవసరాన్ని ప్రస్తావించారు. ఇందుకు హైదరాబాద్, సికింద్రాబాద్, బొల్లారం మూడింటిని కలిపి చీఫ్ కమిషనర్ ప్రావిన్స్‌గా ఏర్పాటు చేయాలన్నారు. అంటే దాని ఉద్దేశం కేంద్ర పాలిత ప్రాంతం చేయడం. ప్రస్తుతం ఢిల్లీ రాజధానిగా ఉంది. దానికి రాష్ట్ర స్థాయి హోదా కూడా ఉన్నది. అయితే అక్కడి పోలీస్ కానీ, భూ లావాదేవీలన్నీ లెఫ్టినెంట్ జనరల్ కార్యాలయమే చూస్తుంది. కానిస్టేబుల్‌ని బదిలీ చేయాలన్నా లెఫ్టినెంట్ జనరలే చేయాల్సి ఉంటుంది. అంటే అధికారాలు, ఆస్తులు అన్నీ కేంద్రానికి కట్టబెట్టి తెలంగాణకు ఏమి కావాలన్నా అడుక్కోవాల్సి ఉంటుంది.నిజానికి తెలంగాణ గుండెకాయ హైదరాబాద్.ఆ గుండెకాయను కోసి కేంద్రం చేతిలో పెట్టడమంటే మన ప్రాణాలను మనమే తర్పణం చేయడం. ఇప్పటికే తెలంగాణ నుంచి వచ్చే నిధులను జనాభా నియంత్రణలో విఫలమైన ఉత్తరాది రాష్ట్రాలకు దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వం 2026లో జరగబోయే పార్లమెంటు నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం చేసేలా ముందుకు వెళుతుంది. తాము దక్షిణాది రాష్ట్రాల్లో పాగా వేయడానికి బిజెపి హైదరాబాద్‌ని ఒక పావుగా వాడుకునే ప్రమాదమున్నది. దేశ సరిహద్దుల్లో తరచూ ఏర్పడుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలన్న అంశంపై యావద్దేశం దృష్టి సారించింది. డా. బీఆర్? అంబేద్కర్ హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధానిగా చూడాలని అనుకున్నారని, 60 ఏళ్లయినా ఈ ప్రతిపాదన అమలులోకి రాలేదని అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ హైదరాబాద్‌లో ఇటీవల అంబేద్కర్? జయంతి రోజున ప్రకటించడం మరోసారి చర్చకు దారి తీసింది. ఈ అంశాన్ని ఎవరో సాధారణ వ్యక్తి ప్రతిపాదిస్తే పెద్దగా పట్టించుకునే పరిస్థితి ఉండదు కానీ, అంబేద్కర్ మనవడే చెప్పడంతో కొంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఆనాడు అంబేద్కర్ హైదరాబాద్‌ను పలుమార్లు సందర్శించిన సందర్భంగా ఇక్కడి వాతావరణం ఆయనను కట్టిపడేసిందని, దేశంలోని అన్ని ప్రాంతాలకు కేంద్ర స్థానంలో ఉండటంతో రెండో రాజధానిగా చేయాలని తన పుస్తకంలో కూడా రాశారని ప్రకాష్ అంబేద్కర్ వేలాదిమంది ప్రజల హర్ష ధ్వానాల మధ్య ప్రకటించారు. హైదరాబాద్ రెండోరాజధానిగా మారాలని కోరుకుంటున్నానని కూడా ఆయన అన్నారు.

# సర్వేల్లో పార్టీలు గెలుపుపై ధీమా....

విజయవాడ, ఏప్రిల్ 19, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రాజకీయ పరిణామాలు అధికార పార్టీని ఉక్కిరి బిక్కిరి చేస్తుంటే క్షేత్ర స్థాయిలో ఓటర్ల మనోగతం మాత్రం వాటితో సంబంధం లేనట్లు సాగుతోందట. ఏపీలో మరో ఏడాదిలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఏ పార్టీకి అనుకూలంగా రాజకీయ వాతావరణం ఉందనే దానిపై పార్టీలు ముందస్తు సర్వేలు చేయిస్తున్నాయి. ఓటర్ల మనోగతాన్ని తెలుసుకోవడంతో పాటు నియోజక వర్గాల్లో ఎవరి సత్తా ఏమిటనే దానిపై అయా సంస్థలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి అంచనా వేస్తున్నాయి.తాజాగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పలు సంస్థలతో ఎన్నికల సరళిపై సర్వేలు చేయించినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి పొలిటికల్ కన్సల్టెంట్‌గా ఉన్న రాబిన్ శర్మ బృందంతో పాటు మరో రెండు సంస్థలు ఏపీలో రాజకీయ వాతావరణంపై సర్వేలు చేసినట్లు తెలుస్తోంది. రాబిన్ శర్మ బృందం జరిపిన సర్వేల్లో టీడీపీ ఒంటరిగా పోటీ చేస్తే వచ్చే ఫలితాలు మధ్యస్తంగా ఉన్నా, జనసేనతో కలిసి పోటీ చేస్తే అధికారానికి చేరువ కావొచ్చని నివేదికలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నివేదిక పూర్తి సంతృప్తికరంగా లేకపోవడంతో వేరే బృందాలతో సర్వేలు చేయించినట్లు తెలుస్తోంది.మరోవైపు ఏపీలో ముందస్తు ఎన్నికల వాతావరణంపై లగడపాటి బృందం కూడా ఓ సర్వే నిర్వహించినట్లు చెబుతున్నారు. మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ సోదరుడు లగడపాటి మధు, ఫ్లాష్ టీమ్‌తో కలిసి ఈ సర్వే నిర్వహించినట్లు చెబుతున్నారు. లగడపాటి సర్వేలో ఫలితాలు వైసీపీకి అనుకూలంగా వెలువడినట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికల్లో వైసీపీకి అనుకూల వాతావరణం ఉందనే నివేదికలు వెలువడినట్లు సమాచారం.2019 ఎన్నికల్లో జగన్ గెలుపుకు కారణమైన అంశాలతో సంబంధం లేకుండా ఈసారి ఓటర్ల తీరు ఉంటుందని సర్వేల్లో వెల్లడైనట్లు చెబుతున్నారు. ప్రస్తుతం రాజకీయంగా అధికార పక్షానికి వ్యతిరేకంగా స్వరాలు వినిపిస్తున్నా, గ్రామీణ ప్రాంతాల్లో వైసీపీకి ఓటర్లలో తిరుగులేని పట్టుందని చెబుతున్నారు. 2009, 2014,2019 ఎన్నికల్లో వరుసగా టీడీపీ గెలువని స్థానాల్లో మళ్లీ వైసీపీకే దక్కొచ్చని అంచనా వేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 53 స్థానాల్లో టీడీపీకి వరుసగా మూడు ఎన్నికల్లో ఓటమి తప్పలేదని, అయా నియోజక వర్గాల్లో పట్టు దక్కించుకోవడం టీడీపీకి కష్టమని సర్వే నివేదికలు చెబుతున్నాయి.మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణపై సర్వేలు చేసే ఆరా సంస్థ కూడా ఇటీవల నిర్వహించిన సర్వేలో వైసీపీకి అనుకూలంగా ఫలితాలు వెలువడినట్లు వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఆరా సంస్థ ఢిల్లీకి చెందిన తమ క్లయింట్ కోసం నిర్వహించిన సర్వేలో వైసీపీ కూటమికి 101 స్థానాలు ఖచ్చితంగా గెలుస్తుందని అంచనా వేసినట్లు చెబుతున్నారు. మరో 26 స్థానాల్లో ఫలితాలు అటుఇటుగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. జనసేన-టీడీపీ కూటమి బలం 47 స్థానాల నుంచి 70 స్థానాల్లోపు మాత్రమే ఉంటుందని అంచనా వేస్తున్నారు. ముందస్తు ఎన్నికల ఫలితాలు వైసీపీకి అనుకూలంగా ఉండటంతో ఆ పార్టీ వర్గాల్లో హుషారుగా ఉన్నాయి.మరోవైపు టీడీపీ మాత్రం ఎన్నికల సర్వేలు, వాటి ఫలితాలతో సంబంధం లేకుండా గెలుపుపై ధీమాతో ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు బలపడిందని టీడీపీ నాయకులు చెబుతున్నారు. సంక్షేమ పథకాలు అందుకునే వారు, అందుకోని వారిలో ప్రభుత్వ వ్యతిరేకత పెరిగిందని చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని టీడీపీ నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# కోనసీమలో కరోనా



అమలాపురం, ఏప్రిల్ 19, దేశ వ్యాప్తంగా క్రమంగా కరోనా బాధితుల సంఖ్య పెరుగుతూ ఉంది. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాప్తి నివారణ చర్యలు చేపట్టాయి. మరోవైపు దేశ రాజధాని ఢిల్లీ సహా కేరళ, మహారాష్ట్ర, లతో పాటు ఆంధ్రప్రదేశ్ లో కూడా కోవిడ్ కేసులు క్రమంగా వెలుగులోకి వస్తున్నాయి. ఏపీలో చావకింద నీరులా విస్తరిస్తోంది కరోనా మహమ్మారి..అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 47మందికి పాజిటివ్ రావడం ఆందోళన కలిగిస్తోంది.. పి.గన్నవరం సీహెచ్‌సీలో ఐదుగురికి కరోనా సోకింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కోవిడ్ కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఇదే విషయంపై జిల్లా వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. ప్రతికూల వాతావరణమే రోజు రోజుకు పెరుగుతున్న కేసులకు కారణం అని చెప్పారు. ఇప్పటి వరకూ జిల్లా వ్యాప్తంగా 47 కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.తాజాగా డి.గన్నవరం అఊఅ లో ఐదుగురికి కోవిడ్ పాజిటివ్ గా నిర్ధారణ అయింది. దీంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తం అయింది. అధికారులను అప్రమత్తం చేసింది. గత కొద్ది రోజులుగా జిల్లాలో కేసుల సంఖ్య పెరుగుతోందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దుర్గారావు చెప్పారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఫీవర్ సర్వే చేయిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకూ జిల్లా వ్యాప్తంగా 47 కోవిడ్ కేసులు నమోదయ్యాయని.. అయితే ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేవని చెప్పారు. కరోనా నిర్ధారణ అయినా బాధితులు హోమ్ ఐసోలేషన్ లో ఉండి చికిత్స తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఒక్కొక్కరుగా అందరూ కోలుకుంటున్నారని. పరిస్థితులు ఆందోళన కరంగా లేవని.. అయినప్పటికి ముందు జాగ్రత్త చర్యలుగా కరోనా నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు దుర్గారావు.మరోవైపు కాకినాడలో కరోనా మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి..ఇప్పటివరకూ కేసులే అనుకుంటే ఇప్పుడు మరణాలు సంభవించడం ఆందోళన కారణమైంది.. కాకినాడ జీజీహెచ్‌లో కొవిడ్‌తో ఇద్దరు మృతి చెందారు..న్యూమోనియాతో ఆసుపత్రిలో చేరారు పేషెంట్లు..ఆ ఇద్దరికి కరోనా సోకడంతో జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు..

విచిత్రమైన వాతావరణం

వేసవి వచ్చేసింది. ఎండాకాలం ప్రారంభమైపోయింది. పలు ప్రాంతాల్లో ఎండల వేడికి జనం అల్లాడుతున్నారు. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతున్నాడు. అయితే, మండుతున్న వేసవిలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం పరిసర ప్రాంతాల్లో భిన్న వాతావరణం కనిపిస్తోంది. ఉదయాన్నే అక్కడ మంచు కమ్మేస్తోంది.. ఇదీ ఏమైనా శీతాకాలామా అనే డౌట్ కలిగిస్తోంది..? అక్కడున్న పరిస్థితులు చూస్తుంటే మీరే నమ్మరు.. సరిగ్గా ఉదయం పది దాటితే మాడుపగిలేలా ఎండ దంచికొడుతుంది.. అదే ఉదయాన్నే సూర్యుడు ఇంకా పొద్దు పొడవకముందే వచ్చే మంచు చూస్తుంటే అక్కడి ప్రాంత ప్రజలు నోరెళ్లబెడుతున్నారు. ఎండలు దంచికోడుతున్న వేళ.. మంచు కురవడం ఏంటీ.. అంటూ ఆశ్చర్యపోతున్నారు.శీతాకాలంలో మంచు కురవడం కామన్.. కానీ.. ఎండాకాలంలో మంచు ఏంటని ముమ్మిడివరం వాసులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. అయితే నియోజకవర్గంలో ఉదయం మంచు.. తర్వాత సూర్యుడు భగభగలు.. ఈ విచిత్ర వాతావరణంతో ఇబ్బందులు పడుతున్నారు. ఒక వైపు సూర్యుడి ప్రతాపం.. మరోవైపు ఉదయమే మంచు కమ్మేయుడం వంటి పరిస్థితులు ఇక్కడి ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. నాలుగు రోజులుగా చోటుచేసుకున వాతావరణ మార్పులతో తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు..ఇక కోవిడ్ పాజిటివ్ కేసులు పెరగడానికి వాతావరణ పరిస్థితులే కారణం అంటున్నారు వైద్య నిపుణులు..విచిత్ర వాతావరణ పరిస్థితుల్లో ప్రజలు రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు వైద్యులు.

# మంగళగిరి వైసీపీలో కొత్త ముఖం



గుంటూరు, ఏప్రిల్ 19, వైసీపీలో మంగళగిరి సీటెవరికి... ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ గా మారింది. ఎన్నికలకు ఇంకో ఏడాది సమయం ఉన్నప్పటికీ అప్పుడే సీట్ ఎవరికి అనే విషయంపై చర్చ మెదలైంది.2019లో పసుపు కుంకుమ ఇచ్చినప్పటికీ చంద్రబాబు నాయుడు ఏపీలో ప్రజల నమ్మకాన్ని ఎందుకు పొందలేకపోయారని.. నారా లోకేష్ మంగళగిరిలో ఎందుకు ఓటమి పాలయ్యారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) ప్రశ్నించారు. పెద్ద కోనేరు అభివృద్ధి పనులను ఆయన మంగళవారం ఉదయం అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్కే మీడియాతో మాట్లాడారు. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏ నిర్ణయం తీసుకున్నా 2024 లో దానికి కట్టుబడి పని చేస్తానని స్పష్టం చేశారు. మంత్రిగా ఉండి లోకేష్ పని చేయలేదనే ప్రజలు మంగళగిరిలో ఓడించారని అన్నారు.2024 ఎన్నికల్లోను మంగళగిరిలో వైసీపీ జెండాను ఎగరవేస్తామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో శాసన సభ్యుడు ఆర్కే కు టికెట్ కేటాయించడం లేదు, అందువల్లనే ఆయన పార్టీ కార్యక్రమాలకు... మా నమ్మకం నువ్వే జగన్ పేరిట నిర్వహించే కార్యక్రమానికి దూరంగా ఉంటున్నారు అంటూ ప్రతిపక్ష తెలుగుదేశం నేతలు చేస్తున్న ఆరోపణలపై మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే కామెంట్స్ చేశారు. జగనన్నను, ఆర్కేను ప్రజలు నమ్మారు కాబట్టే అండగా నిలిచారని తెలిపారు. మంగళగిరిలో 2014-19 కి ముందు 2019 తర్వాత మధ్య జరిగిన అభివృద్ధి లో వ్యత్యాసం అందరికీ తెలుసని చెప్పారు. వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు పెద్ద కోనేరు అభివృద్ధి పనులను పూర్తి చేసి తీరుతామని అన్నారువైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్ణారెడ్డి గతంలో ఇలానే వార్తల్లో వ్యక్తిగా మారారు. ఇటీవల శాసనసభ్యులతో ముఖ్యమంత్రి జగన్ సమావేశం అయ్యారు. అయితే ఈ సమావేశానికి హాజరు కాని ఎమ్మెల్యేలలో ఆర్కే కూడా ఉన్నారు. ఆయన నియోజకవర్గంలోనే ముఖ్యమంత్రి నివాసం ఉంటున్నారు. అయినా ఈ సమావేశానికి ఆళ్ళ హాజరు కాకపోవటం చర్చకు తెరతీసింది. అయితే ఈ విషయంపై పార్టీ నేతలు ఆళ్లరామక్రిష్ణారెడ్డి వద్ద ప్రస్తావించగా, తన నియోజకవర్గంలోనే ఉంటున్న ముఖ్యమంత్రి జగన్ నిత్యం అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, వాటన్నింటికి తాను వెళ్ళటం లేదు కదా అని నవ్వుతూ ప్రశ్నించారంట. అంటే అసలు విషయాన్ని అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నది తన అభిప్రాయంగా మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే లైట్ తీసుకున్నారని చెబుతున్నారు.మంగళగిరిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి బీసీ వర్గాలకు చెందిన నేతలకు భారీగా చేరికలు జరిగాయి. ఎమ్మెల్సీగా మురుగుడు హనుమంతరావును ఎంపిక చేశారు. అంతే కాదు తెలుగు దేశంలో కీలకంగా ఉన్న గంజి చిరంజీవిని సైతం పార్టీలోకి తీసుకువచ్చి, చేనేత విభాగ రాష్ట్ర అద్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. ఇక మాజీ శాసన సభ్యురాలు కాండ్రు కమలతో పాటుగా పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన నేతలు, బీసీ నేతలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టిలోకి తీసుకువచ్చారు. స్థానికంగా తెలుగు దేశం నుండి పోటీ చేసే నారా లోకేష్ కు పూర్తిగా చెక్ పెట్టేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి బీసీ వర్గాలకు ప్రాధాన్యత ఇస్తారని ప్రచారం జోరందుకుంది.

### డా.శ్రీహరిరావు హత్య కేసులో జిల్లా ఎస్పీ కి బుద్ధప్రసాద్ విజ్ఞప్తి

విజయవాడ అవనిగడ్డ నియోజకవర్గంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన డా. శ్రీహరి రావు హత్య కేసులో నేటివరకు ఎలాంటి పురోగతి లేనందున, వెంటనే గూగుల్ టెక్ అవుట్ పద్ధతి ద్వారా విచారణ సాగించి నిందితులను గుర్తించాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ జిల్లా ఎస్పీ జాషువాకు విజ్ఞప్తి చేశారు. అవనిగడ్డ గ్రామానికి చెందిన సుప్రసిద్ధ వైద్యులు డా. శ్రీహరిరావు 2020 నవంబర్ 28 న దారుణంగా హత్యకు గురయ్యారని, 26 నెలల క్రితం ఈ హత్య జరిగితే నేటివరకు కేసును ఛేదించలేదని, అసలు కేసు దర్యాప్తులో ఉన్నదో లేక మూసివేశారో తెలియని పరిస్థితి నెలకొందని బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. డా. శ్రీహరిరావును దొంగలు హత్య చేశారో, వ్యాపార భాగస్వాములు హత్య చేశారో, బంధువులు హత్య చేశారో తెలియక ప్రజలు రకరకాలుగా ఊహాగానాలు చేస్తున్నప్పటికీ, కేసు విషయమై పోలీసు వారు ఎలాంటి వివరణ ఇవ్వలేదని బుద్ధప్రసాద్ గుర్తు చేశారు.

# కాంగ్రెస్ టూ బీజేపీ... భారీ చేరికలు ఉంటాయా

తిరుపతి, ఏప్రిల్ 19, ఆంధ్రప్రదేశ్ బీజేపీలో పెద్ద ఎత్తున నేతల చేరికలు ఉండే అవకాశం కనపిస్తోంది. భారతీయ జనతా పార్టీలో చేరిన కిరణ్ కుమార్ రెడ్డి ఏపీ బీజేపీ బలోపేతం కోసం అప్పుడే గ్రౌండ్ వర్క్ ప్రారంభించినట్లుగా తెలుస్తోంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన ఆయనకు రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతమైన పరిచయాలు ఉన్నాయి. అదే సమయంలో ఏపీలో ఆయన అనుచరులు ఎక్కువ మంది ఉన్నారు. అయితే జైసమైక్యాంధ్ర పార్టీ వైఫల్యం తర్వాత రాజకీయ భవిష్యత్ కోసం ఎక్కువ మంది ఇతర పార్టీల్లో చేరిపోయారు. కొంత మంది సొంత కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారు. ఇప్పుడు వారందరూ మళ్లీ కిరణ్ కుమార్ రెడ్డితో టచ్‌లోకి వస్తున్నట్లుగా చెబుతున్నారు. కిరణ్ సమక్షంలో ఒకే సారి భారీగా చేరికల కోసం ప్లాన్ చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. కొంత మంది మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా బీజేపీలో చేరే అవకాశాలు ఉన్నాయి. పల్లంరాజు, ఏరాసు ప్రతాప్ రెడ్డి, జీవీ హర్షకుమార్, రఘువీరారెడ్డి, శైలజానాథ్ వంటి పేర్లు వినిపిస్తున్నాయి. వీరంతా కిరణ్‌తో సన్నిహితంగా ఉన్నా.. కాంగ్రెస్ పార్టీని విడిచి పెట్టి రాలేదు. వీరందరితో చర్చలు జరుపుతున్నట్లుగా తెలుస్తోంది. బీజేపీ నాయకత్వం కూడా కిరణ్ కుమార్ రెడ్డికి పూర్తి స్థాయిలో చేరికల విషయంలో స్వేచ్ఛ ఇచ్చినట్లుగా చెబుతున్నారు. పార్టీ బలోపేతం కోసం ఎవర్నీ అయినా ఆహ్వానించవచ్చునని వర్గ పోరాటాలకు అవకాశం ఉండకుండా చూస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇప్పటి వరకూ చాలా మంది కాంగ్రెస్ నేతలు బీజేపీలో చేరాలని అనుకున్నారు కానీ వారికి సరైన వేదిక దొరకలేదు. ఇప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి చేరికతో వారందరికీ ఓ దారి కనిపించినట్లయిందని భావిస్తున్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రాను రాను దిగజారిపోతోంది. అక్కడక్కడ మిగిలి ఉన్న నేతలు పార్టీ హైకమాండ్ పై అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల ఏపీ పీసీసీ చీఫ్ అధ్యక్షుడ్ని మార్చారు. అయితే ప్రజాప్రతినిధిగా కూడా ఎన్నిక కాని గిడుగు రుద్రరాజు నియమించడంతో చాలా మంది సీనియర్లు అసంతృప్తికి గురయ్యారు. బహిరంగంగానే తమ వ్యతిరేకతను తెలిపారు. కానీ ప్రత్యామ్నాయం లేకపోవడం వల్ల అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు కిరణ్ సాయంతో వారంతా బీజేపీలోకి ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. ఒక్కొక్కరుగా కాకుండా పెద్ద ఎత్తున మాజీ ప్రజాప్రతినిధులు బీజేపీలో చేరడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లుగా బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయంలో మంచి ముహూర్తం చూసుకుని చేరికల కార్యక్రమాలను ఖరారు చేసే అవకాశం ఉంది. కర్ణాటకలో ఎన్నికలు పూర్తయిన తర్వాత ఏపీ బీజేపీ వ్యవహారాల్లో పూర్తి స్థాయిలో దృష్టి పెట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి మూడు వారాల పాటు కుటుంబంతో విదేశీ పర్యటనకు వెళ్లారు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత చేరికలపై ప్రత్యేకంగా దృష్టి సారించే అవకాశం ఉంది.

# సూరికి మళ్లీ సారీయేనా

అనంతపురం, ఏప్రిల్ 19, గోనుగుంట్ల సూర్యనారాయణ అలియాస్ వరదాపురం సూరి రాజకీయాల్లో తనకు తానే ఫుల్? స్టాప్ పెట్టుకున్నారనే అనిపిస్తుంది. టీడీపీ నుంచి బయటకు వెళ్లిపోయి తాత్కాలిక ప్రయోజనం కోసం బీజేపీలో చేరిన సూరికి రాజకీయ భవిష్యత్ కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఆయన పార్టీ మారినా ఐదేళ్లు కమలం మాటున తలదాచుకునేందుకు ఉపయోగ పడి ఉండవచ్చేమో కాని, శాశ్వతంగా ధర్మవరానికి దూరమవుతారా? అన్న చర్చ మొదలయింది. పాపం.. సూరన్న అనే వాళ్లు కొందరైతే... పార్టీకి నమ్మక ద్రోహం చేసిన వారికి అలాగేశాస్తి జరగాలి అని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. దీనికి కారణం లేకపోలేదు. వచ్చే ఎన్నికల్లో వరదాపురం సూరి ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. 2014 ఎన్నికల్లో ఆయన టీడీపీ నుంచి పోటీ చేసి ధర్మవరం ఎమ్మెల్యేగా నెగ్గారు. అప్పుడు కూడా ప్రత్యర్థి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి. అయితే 2019 ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. అధికార వైసీపీ నుంచి వేధింపులు, కేసుల నుంచి కాపాడుకోవడానికి ఆయన బీజేపీ పంచన చేరారు. ఎందుకు చేరారో ఆయనతో పాటు ఆ ప్రాంత ప్రజలందరికీ తెలుసు. నియోజకవర్గంలో పెద్దగా బలం లేని పార్టీలో చేరడం ఆయన కేవలం తనను రక్షించుకోవడం కోసమే. అదే ఆయనను రాజకీయంగా బలి తీసుకున్నట్లయింది.

ఆయనకు గత అనుభవాలు కూడా ఇప్పుడిప్పుడే గుర్తుకొస్తున్నాయి. 2009 ఎన్నికల్లో ధర్మవరం నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి కేతిరెడ్డి చేతిలోనే ఓటమి పాలయ్యారు. ఎన్నికలకు ముందు టీడీపీలోకి వద్దామనుకున్నారు. కానీ ఎంత ప్రయత్నించినా సాధ్యం కావడం లేదు. ఎందుకంటే అక్కడ పరిటాల శ్రీరామ్ పాతుకుపోయారు. ధర్మవరం నియోజకవర్గంలో పరిటాల కుటుంబానికి ప్రత్యేక ఓటు బ్యాంకు ఉంది. అందుకే టీడీపీ అధినేత చంద్రబాబు కూడా ఎన్నాళ్లు వెయిట్ చేస్తారు. రెండేళ్లు ముందుగానే పరిటాల శ్రీరామ్ కు ధర్మవరం నియోజకవర్గ బాధ్యతలను అప్పగించారు. అక్కడ శ్రీరామ్ తిరుగుతూ కేతిరెడ్డిపై పోరాటం చేస్తూ క్యాడర్ వెంట నిలబడి ఉన్నారు. వరదాపురం సూరి అభ్యర్థిత్వాన్ని పరిటాల శ్రీరామ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కష్ట సమయంలో పార్టీని వదిలేసి వెళ్లిపోయిన వారిని తిరిగి ఎలా చేర్చుకుంటారన్న ప్రశ్న ధర్మవరం టీడీపీ క్యాడర్ నుంచి వినిపిస్తుంది. పరిటాల శ్రీరామ్ కూడా వరదాపురం సూరి టీడీపీలో చేరిపై ఘాటుగానే స్పందిస్తున్నారు. ఇద్దరి మధ్య వార్ ఎప్పటినుంచో జరుగుతుంది. తిరిగి వరదాపురం సూరిని పార్టీలోకి చేర్చుకుని ధర్మవరం టిక్కెట్ ఇచ్చినా పరిటాల వర్గం సహకరించనంతగా. తాజాగా యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ధర్మవరం టీడీపీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ అని ప్రకటించారు. లోకేష్ సాధారణ నేత కాదు. ఆయన చెబితే అది అధికారిక ప్రకటనగానే చూడాలి. ఆషామాషీగానో.. సరదాగానో.. తమాషాగానో చేసి ఉంటారని అనుకోవడానికి వీలులేదు. చంద్రబాబు ఆదేశాల మేరకు పాదయాత్రలో ఆయన అభ్యర్థులను ప్రకటిస్తూ వస్తున్నారు. ముఖ్యమైన నేతల విషయంలోనే లోకేష్ ప్రకటస్తున్నారు తప్పించి అన్ని చోట్లా ఇష్టమొచ్చినట్లు ప్రకటించరు. లోకేష్ నోటి నుంచి వచ్చింది అంటే అది సెలక్షనే.. ఎలక్షన్ లో ఎలాంటి మార్పు ఉండదు. దీంతో వరదాపురం సూరి ఏం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఆయన బీజేపీలోనే ఉన్నారు. ఇప్పుడు మళ్లీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తారా? లేదా బీజేపీ నుంచి బరిలో ఉంటారా? అన్నది చర్చనీయాంశమైంది. ఆయన ఏ పార్టీ నుంచి పోటీ చేసినా అది వైసీపీకే అనుకూలిస్తుంది. అందుకే టీడీపీ ఆయనకు ఏ రకమైన రాజకీయ ఏర్పాట్లు చేస్తుందన్నది కూడా హాట్ టాపిక్ గా మారింది.

# ఎట్టకేలకు పోర్టుకు మోక్షం

శ్రీకాకుళం, ఏప్రిల్ 19, దాదాపు నాలుగున్నర దశాబ్దాల క్రితం తెరపైకి వచ్చి. భావనపాడు పోర్టు పేరుతో జిల్లావాసులను ఊరించినా.. తాజా మూలపేట పోర్టుగా పేరు మార్చుకుని శంకుస్థాపన పూర్తి చేసుకుంది. జిల్లాలో పోర్టు ఏర్పాటు చేయాలన్న ప్రతి పాదనపై ఎన్నికల సమయంలోనే నాయకులకు ప్రేమ పుట్టు కొస్తోందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల ఏడాదిలో దీన్ని ఏదోవిధంగా తెరపైకి తేవడం, హామీలు గుప్పించడం.. అధికారంలోకి వచ్చాక ఒకటీ అరా పనులు చేసి మూలన పడేయడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. 1978లో మర్రి చెన్నారెడ్డి సీఎంగా ఉన్నప్పుడు తొలిసారి ప్రతిపాదించిన ఈ పోర్టు వైపు మళ్లీ 1989 అక్టోబర్ వరకు ఎవరూ కన్నెత్తి చూడలేదు. ఇదే ఏడాది డిసెంబరులో ఎన్నికలు రావ డంతో అక్టోబరులో నిధులు విదిలించారు. 1983లో ఎన్టీ రామారావు అధికారంలోకి వచ్చిన తర్వాత కొంత కదలిక వచ్చినా ఫలితం కనిపించలేదు. మళ్లీ 2019 ఎన్నికల ముందు చంద్రబాబు పోర్టు అంశాన్ని తెరపైకి తెచ్చారు. మళ్లీ ఇన్నాళ్లకు .. మరో ఏడాదిలో ఎన్నికలు జరగనున్న తరుణంలో వైసీపీ ప్రభుత్వం భావనపాడు పోర్టును మూలపేట పోర్టుగా మార్చి బుధవారం సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా దీన్ని ఎన్ని కల స్టంట్ గా మిగిల్చేస్తారో.. చిత్తశుద్ధితో పనులు పూర్తి చేస్తారో చూడాలి. అయితే గతంతో పోలిస్తే నిర్మాణ వ్యయం, పరిధి, నష్టాలు తగ్గడంతో నిర్మాణానికి మార్గం సుగమమైనట్లే ఉంది. ప్రస్తుతం మూలపేటకు మారిన భావనపాడు గ్రీన్ఫీల్డ్ పోర్టు జిల్లావాసుల నాలుగున్నరదశాబ్దాల కల. రూ.13.48 కోట్ల అంచనా వ్యయం తో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి 1978 అక్టోబరు 13న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఆ ప్రకారం 1980 బడ్జెట్ లో తొలిసారి రూ.1.81 కోట్లు మంజూరు చేశారు. 1988 నాటికి నిర్మాణం పూర్తి చేయాలని నిర్ణయించినా కార్యరూపం దాల్చలేదు. సుమారు 27 సర్వేలు నిర్వహించినా పోర్టుకు మోక్షం కలగలేదు. 1983 మే 31న హార్బర్ రక్షణకు రూ. 52.65 లక్షలతో సముద్రంలో రాతిగోడల నిర్మాణానికి సాంకేతిక అనుమతి లభించింది.ఉత్తరం వైపు 747 మీటర్లు, దక్షిణ వైపు 542 మీటర్ల పొడవున గోడలు కట్టి మధ్యలో ఇసుక తవ్వి మూడు దశల్లో పోర్టు నిర్మా ణం చేపట్టాలని నిర్ణయించారు. ఒకటో దశలో 415 మీటర్ల పొడవు, 2 మీటర్ల లోతు, రెండో దశలో 145 మీటర్ల పొడవు, మూడో దశలో సముద్ర ముఖద్వారం వద్ద 320 మీటర్ల పొడవు, 3 మీటర్ల లోతులో మొత్తం 50 మీటర్ల వెడల్పు, 1180 మీటర్ల పొడవున నిర్మించ డానికి టెండర్లు పిలిచారు. ఆ మేరకు 1989 ఏప్రిల్ నాటికి గోడల నిర్మాణం పూర్తయింది. అయితే పూర్తి స్థాయిలో డ్రెడ్జింగ్ జరపకుండా 1015 మీటర్ల కాలువ మాత్రమే త్వ 1988 జనవరి 6న సముద్రంతో అను సంధానించారు. దాంతో అలల తాకిడికి హార్బర్ ముఖ ద్వారం మళ్లీ ఇసుకతో మూసుకుపోయింది. ఆ తర్వాత 69,900 క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వినా ఫలితం దక్కలేదు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చి స్టేషన్ సలహాతో 1989 ఫిబ్రవరిలో శాస్త్రవేత్తల బృందం కొన్ని సూచనలు చేస్తూ ఒక నివేదిక ఇచ్చింది. ఆ ప్రకారం దక్షిణ గోడను రూ.4.12 కోట్లతో 60 మీటర్ల మేరకు పొడిగించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.కాగా, 1978లో రూ.13.48 కోట్లుగా ఉన్న అంచనా వ్యయాన్ని 199 నవంబరులో రూ.15 కోట్లకు పెంచి 1991 మార్చినాటికి పనులు పూర్తి చేయాలని నిర్ణయించారు. అయితే నామమాత్రంగా నిధులు విదల్చడంతో పనులు ముందుకు సాగలేదు. 2004 అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సాంకేతిక కారణాలతో చేతులెత్తేసింది. కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో ఎన్నికల నోటిఫికేషన్ కు ముందు శంకుస్థాపనకు ప్రయత్నాలు చేసి వెనకడుగు వేశారు. తర్వాత వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం పోర్టు నిర్మాణానికి 14 వేల ఎకరాలు సేకరించాలని తీసుకున్న నిర్ణయం ఆ ప్రాంతవాసులను అనుకూల, వ్యతిరేక వర్గాలుగా విడదీసింది. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రతిపక్షనేతగా ప్రజా సంకల్పయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రైవేట్ యాజమాన్యంలో పోర్టు నిర్మించనున్నట్టు ప్రకటించారు.గత టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో, ఆ తర్వాత మళ్లీ ఎన్నికల ముందు హడావుడి చేసింది. పోర్టుకు 14 వేల ఎకరాలు సేకరించాలని 2015 సెప్టెంబరులో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. కానీ 2018లో 4,178 ఎకరాలతో నిర్మించాలని ప్రయత్నించారు. దానికి అనుగుణంగా 2019 జనవరి, ఫిబ్రవరి నెలల్లో నోటిఫికేషన్లు జారీ చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పోర్టు మొదటి దశ పనులు 36 నెలల్లో పూర్తి చేసేందుకు కార్యాచరణ రూపొందించినట్టు 2020లో ప్రకటించింది. మొదటి విడతలో మూడు సాధారణ కార్గో బెర్తులు, ఒక బల్క్ కార్గో బెర్త్ తోపాటు 500 ఎకరాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. రూ.3,670 కోట్లతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారైందని, ఆర్థికశాఖ నుంచి అనుమతి రాగానే టెండర్లు పిలవనున్నట్లు ఏపీ మారిటైమ్ బోర్డు 2021 జూలైలో ప్రకటించింది. తొలి దశలో రూ.4,361.91 కోట్లతో పోర్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అదే ఏడాది ఆగస్టులో అనుమతి మంజూరు చేసింది. ఆ మేరకు రైట్స్ సంస్థ రూపొం దించిన సవరించిన ప్రాజెక్టు నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించింది. భావనపాడు పోర్ట్ డెవలప్మెంట్ కార్పొ రేషన్ లిమిటెడ్ ఈ పోర్టును అభివృద్ధి చేయనుండగా, ఏపీ మారిటైమ్ బోర్డు పర్యవేక్షిస్తుందని ప్రభుత్వ ఉత్తర్వు ల్లో పేర్కొన్నారు. పోర్టు నిర్మాణానికి నిధులు సమీకరణ లో భాగంగా రూ.3,053.34 కోట్ల రుణం తీసుకోవడానికి ఏపీ మారిటైమ్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది.మొదట ప్రతిపాదించిన భావనపాడు వద్ద పోర్టు నిర్మా ణానికి భౌగోళిక, సాగర గర్భంలో పరిస్థితులు ప్రతిబంధకంగా మారాయి. ఇక్కడ సముద్రం లోతు పోర్టు నిర్మాణానికి అనుకూలంగా లేదని నిపుణులు తేల్చారు. దాంతోపాటు ఆ ప్రాంతంలో ఎక్కువగా ఇసుక మేటలు వేసి దిబ్బలుగా పేరుకుపోతుంటుంది. దాంతో నౌకలు బెర్త్ పైకి రావడానికి వీలుపడదు. ఈ కారణాలే పోర్టు నిర్మాణంలో జాప్యానికి మరో ప్రధాన కారణంగా నిలిచాయి. వీటిని ఎలా అధిగమించాలన్న దానిపై పలు సంస్థలు ఎన్నో అధ్యయనాలు జరిపాయి. ఇసుక మేట లను అడ్డుకోవడానికే ఎన్టీఆర్ హయాంలో రక్షణ గోడలు కూడా నిర్మించారు. కానీ ఫలితం లేకపోవడంతో చివరికి నిర్మాణ ప్రాంతాన్ని మార్చడంతోపాటు పరిధి తగ్గిస్తేతప్ప సాధ్యం కాదని తేలడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు నిర్ణయం తీసుకుంది.సవరించిన డీపీఆర్ ప్రకారం వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడ, కొమరల్తాడ, కొత్తపేటలను తప్పించి సంతబొమ్మాళి మండలం భావన పాడుకే పరిమితం చేస్తున్నట్టు ప్రకటించారు. 2,363 ఎకరాల భూమిని సేకరించాలని జగన్ సర్కార్ నిర్ణయించి టీడీపీ హయాంలో జారీచేసిన భూసేకరణ నోటిఫికేషన్ ను వెనక్కు తీసుకుంటూ

2021 నవంబరులో ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే పోర్టు నిర్మాణ ప్రాంతాన్ని మూల పేట, విష్ణుచక్రం పరిధిలోకి మార్చుతున్నట్టు గత ఆగస్టులో ఉత్తర్వులు జారీచేశారు. తాజాగా పోర్టు పేరును మూలపేట పోర్టుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.మొదటి దశ నిర్మాణాన్ని 1010 ఎకరాల నుంచి 675.60 ఎకరాలకు కుదించి భూ సేకరణ చేపట్టారు. పోర్టు కోసం గ్రామాన్ని, భూములను త్యాగం చేసినం దున తమ గ్రామం పేరునే పోర్టుకు పెట్టాలని మూలపేట వాసులు విన్నపం మేరకు ప్రభుత్వం పేరు మార్చింది. 2022 ఆగస్టులో జారీచేసిన ఉత్తర్వుల మేరకు గత ఏడాది నవంబరు 3న మూలపేట రైతులతో సమావేశం నిర్వహించి ఎకరాకు రూ.18 నుంచి రూ.25 లక్షలకు పెంచి పరిహారం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించడం తో రైతులు అంగీకరించారు. నిర్వాసితులకు ప్రత్యేకంగా పునరావాస కాలనీ కోసం కస్పా నౌపడలో ఎకరా రూ. 26 లక్షలు వెచ్చించి భూమి కొనుగోలు చేశారు. మొత్తంగా భావనపాడు పోర్టు కోసం 675.60 ఎకరా లను సేకరించింది. ఇందులో ప్రైవేటు భూములు 433.71 ఎకరాలు కాగా, తీర ప్రాంతంతో కలిపి 241.89 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది.రూ.3200 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు ఈ నెల 19న శంకుస్థాపన చేసేందుకు మూహూర్తం నిర్ణయించారు. ఫేజ్-1 పనులను విశ్వ సముద్ర గ్రూప్ దక్కించుకుంది. టెక్కలి మండలం బూరగాంలో 32.78 ఎకరాలు, పాత నౌపడలో 5.50 ఎకరాలు, కొండ భీంపురంలో 5.69 ఎకరాలు, నందిగాం మండలం దిమిలాడలో 21.17 ఎకరాలు, నర్సిపురంలో 12.15 ఎకరాలు, దేవలభద్ర లో 3.56 ఎకరాలు, సంతబొమ్మాళి మండలం మర్రి పాడులో 27.38 ఎకరాలు, కస్పా నౌపడలో 5.17 ఎకరాలు, రాజపురంలో 320.31 ఎకరాల సేకరణ సేకరించిన భూముల్లో రోడ్డు కనెక్టివిటీ కోసం 327.15 ఎకరాల కోసం ఇప్పటికే రైతులతో సంప్రదింపులు పూర్తిచేశారు. రైల్వే కనెక్టివిటీ కోసం 100.27 ఎకరాలు, మిగతాది పోర్టు కోసం వినియోగించనున్నారు.

## ఏపి దివాళా తీసినట్టేనా...

విజయవాడ, ఏప్రిల్ 19, విభజన సమస్యలపై కేంద్రంతో చర్చించేందుకు సిఎస్, ఆర్థికశాఖ కార్యదర్శి, మరో రెండు, మూడు శాఖల కార్యదర్శులు ఢిల్లీ వెళుతున్నట్లు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి తెలిపారు. కేంద్రంలో ఉన్నత స్థాయిలో మాట్లాడేందుకు ముఖ్యమంత్రి అవసరం ఉన్నందున సిఎం కూడా అందుబాటులో ఉంటే బాగుంటుందని కోరామని, వ్యక్తిగత పర్యటనలు ఉన్నా వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేయడంతో సిఎం తన విదేశీ పర్యటనను వాయిదా వేసుకున్నారని చెప్పారు.ఏపీ అధికారుల బృందం ఢిల్లీ వెళ్లిన తర్వాత అక్కడ అవసరాన్ని బట్టి ముఖ్యమంత్రికి సమాచారం ఇస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్రెడ్డి వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం సోమవారం వసతి దీవెన నిధులు విడుదల చేయాల్సి ఉన్నా, ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో అంచనా వేసిన స్థాయిలో నిధులు సమకూరకపోవడంతో కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే జరిగాయన్నారు. వీటిపై మీడియాలో రకరకాలుగా కథనాలు వస్తున్నాయని, అందుకే వివరణ ఇస్తున్నట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఐదేళ్లు పరిపాలించమని చాన్సిస్తే మొత్తం నాశనం చేసేసి నాలుగేళ్లకే దివాలా ప్రకటించే పరిస్థితి వచ్చింది. ఓ వైపు నిధులు లేవు.. ఆదాయం లేదు.. అప్పులు మాత్రం లక్షల కోట్లకు చేరాయి. మరో వైపు అధికారంలోకి రావడానికి చేసిన తప్పులు వెంటకు చుట్టుకుంటున్నాయి. ఇప్పుడు ఏం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఆదుకోవాలని ఢిల్లీకి చీఫ్ సెక్రటరీ నేతృత్వంలో అధికారుల బృందాన్ని పంపుతున్నారు. దివాలా తీశామని పరోక్షంగా చెప్పిన సీఎస్ ఏపీ ఆర్థిక పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఈ నెలలో ముందస్తుగా రూ. మూడు వేల కోట్ల అప్పు ఆర్బీఐ నుంచి తెచ్చి రెండున్నర వేల కోట్ల వరకూ వేస్ అండ్ మీన్స్ వాడేసినా ..ఇప్పటికీ పెన్షనర్లకు పూర్తి స్థాయిలో ఇవ్వలేదు. మరో రూ. ఐదు వందల కోట్ల వరకూ బాకీ ఉంది. డబ్బులు లేవనే విద్యా దీవెన వాయిదా వేశామని సీఎస్ చెబుతున్నారు. ఇటీవల మీట నొక్కిన పథకాలకూ నిధులు లబ్దిదారుల ఖాతాల్లో జమ కావడం లేదు. దీంతో తమకు రావాల్సి న నిధుల కోసమంటూ సీఎస్ నేతృత్వంలో ఢిల్లీ వెళు తున్నారు. వారి టార్గెట్ కనీసం అప్పులకు పర్మిషన్ తెచ్చుకోవడమే. జగన్ ఢిల్లీకి వస్తే ఇక షా, మోదీ కలవడం కష్టమే మరో వైపు సీఎం జగన్ ఢిల్లీ వస్తే మాట్లాడేందుకు ఎవరూ ఆసక్తి చూపించడం లేదు. ఎప్పుడు వచ్చినా ఆయన వ్యక్తిగత అవసరాలు.. లేకపోతే అప్పులే ఎజెండా ఉంటున్నాయి. ప్రతీ నెలలో ఒకటి, రెండు సార్లు వస్తూండటంతో మోదీ, అమిత్ షా కూడా అపాయింట్ మెంట్లు ఇచ్చేందుకు ఆసక్తి చూపించడంలేదు. సీఎం స్థాయిలోనే సాధ్యం కాకపోతే ఇక సీఎస్ చేసేదేమీ లేదు. కేసులు వేగంగా చుట్టుముడుతూండటంతో ? వైసీపీకి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఓ వైపు బిగబట్టిన బిల్లుల చెల్లింపులు.. భయపెడుతున్నాయి. సొంత పార్టీ కి చెందిన వారు బహిరంగంగా చెప్పుతో కొట్టుకుంటున్నారు. హైకోర్టు ఈ మధ్య బిల్లులు చెల్లించమని దాఖలవుతున్న పిటిషన్ల విషయంలో కాస్త వేగం తగ్గించడంతో.. కోర్టు ధిక్కరణ కేసుల్లో చెల్లింపులు తగ్గాయి?.కానీ కాంట్రాక్టర్లు మాత్రం చెప్పులతో కొట్టుకుంటున్నారు. ఇప్పుడు ఏమీ చేయలేని పరిస్థితి వచ్చిందని? ఇక దివాలా తీయడమే మిగిలిందని.. ఏపీ ప్రభుత్వ వ్యవహారాలపై అవగాహన ఉన్న వారు సెటైర్లు వేస్తున్నారు.

## ఏప్రిల్ 20న శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల కోటా విడుదల

తిరుమల తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన జూలై నెల కోటాను ఏప్రిల్ 20న ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్లైన్లో విడుదల చేయనుంది. ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఏప్రిల్ 22వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చు. అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు లక్కీడిప్ లో టికెట్లు మంజూరవుతాయి. ఈ టికెట్లు పొందిన వారు సొమ్ము చెల్లించి ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవాటికెట్ల కోటాను ఏప్రిల్ 20వ తేదీ ఉదయం 11.30 గంటలకు ఆన్లైన్లో విడుదల చేస్తారు.

శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా....

శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన జూలై నెల ఆన్ లైన్ కోటాను ఏప్రిల్ 20వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు టిటిడి విడుదల చేయనుంది.

## బైకు దొంగ అరెస్టు

మదనపల్లె మదనపల్లె పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలను చోరీ చేస్తున్న నిందితుడ్ని అరెస్టు చేసినట్లు డీఎస్పీ కేశప్ప తెలిపారు. నేడు మదనపల్లె టుటౌన్ పోలీస్టేషన్ నందు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో ద్విచక్రవాహనాలు వరుసగా చోరీ అవుతుండటంతో జిల్లా ఎస్పీ గంగాధర్ రావు ఆదేశానుసారం రెండో పట్టణ సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ చంద్రశేఖర్ తో పాటు కొంతమంది సిబ్బందిని ప్రత్యేక బృందంగా ఏర్పాటు చేశామన్నారు. మంగళవారం వారపుసంత కావడంతో ఆర్టీసీ బస్టాండు వద్ద వాహనాలు తనిఖీ ముమ్మరం చేశామన్నారు. అందులోనూ ఇదే మార్గంలో సంతకు వెళ్లే వారు ఉండటంతో తనిఖీ నిర్వహిస్తుండగా గుర్రంకొండ మండలం సంఘ సముద్రం పంచాయతీ కొత్తపల్లె గ్రామానికి చెందిన పఠాన్ నూర్ మహమ్మద్ పోలీసు సిబ్బందిని చూసి తప్పించుకుని వెళ్తుండగా పట్టుకున్నారన్నారు.

## కేసులతో వైసీపీ.... ఉక్కిరి బిక్కిరి

విజయవాడ, ఏప్రిల్ 19,ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు డైనమిక్గా మారుతున్నాయి. ఏ రోజు ఎలాంటి పరిస్థితి ఉంటుందో అంచనా వేయడం కష్టంగా మారింది. అధికార వైఎస్ఆర్సీపీని సమస్యలు చుట్టు ముడుతున్నాయి. ఓ వైపు పాలనా పరమైన సవాళ్లు మరో వైపు కేసులు చుట్టు ముడుతున్నాయి. ఈ కేసులు ప్రతిపక్షాలకు సంబంధం లేనివి. గతంలో తమకు రాజకీయంగా మేలు చేసిన కేసులు ఇప్పుడు వైఎస్ఆర్సీపీకి చికాకు తెప్పిస్తూండటం ఏపీ రాజకీయాల్లో ప్రత్యేకం అనుకోవాలి. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ఏపీ అధికార పార్టీ పూర్తిగా డిఫెన్స్లోకి వెళ్లిపోతోంది. ప్రతీ దానికి వివరణ ఇవ్వాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితిని కంటిన్యూ చేస్తూ.. వైఎస్ఆర్సీపీని ఉక్కిరి బిక్కిరి చేయాలని విపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. దీంతో ఏపీలో రాజకీయ ఎజెండా సెట్ అవుతున్నట్లుగా కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ఆర్సీపీ ఎగ్రెసివ్ గా నిర్ణయాలు తీసుకుంటుంది. దూకుడుగా ఉంటుంది. తెలుగుదేశం పార్టీ సంప్రదాయ రాజకీయాలు చేస్తుంది. సహజంగా ఓ సారి అధికారంలో ఉండి ఓడిపోయిన పార్టీపై.. అధికారంలోకి వచ్చే పార్టీ ఎదురుదాడి చేయడానికి ఎప్పటికప్పుడు డిఫెన్స్లో పడేయడానికి చాలా అవకాశాలు ఉంటాయి. గత ప్రభుత్వ తప్పులను బయట పెట్టి .. ప్రజల్లో విపక్ష పార్టీని ఇబ్బంది పెట్టవచ్చు. వైఎస్ఆర్సీపీ మొదటి రెండేళ్లు అదే ప్రయత్నాలు చేసింది కానీ... రాను రాను గత ప్రభుత్వంలో ఫలానా తప్పు జరిగిందని సాక్ష్యాలతో సహా ప్రజల ముందు పెట్టలేకపోయారు. కానీ రెండేళ్ల తర్వాత నుంచి తామే కార్నర్ అవుతూ వస్తున్నారు. సంక్షేమ పథకాలు మాత్రమే ఎజెండా కావడం అభివృద్ధి లేకపోవడంతో ప్రధానంగా మైనస్ అయింది. వాటికి తోడు ఇప్పుడు గత నాలుగేళ్లుగా మెల్లగా నడుస్తున్న కేసులు ఎన్నికలకు ఏడాది ముందు క్లైమాక్స్కు వచ్చేశాయి. ఈ కేసుల వల్ల ప్రతిపక్షం టీడీపీకి ఇసుమంత ఇబ్బంది కలగదు.. కానీ అధికార పార్టీ మాత్రం ఎప్పటికప్పుడు వివరణ ఇచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది. వైఎస్ వివేకా హత్య ఘటన గత ఎన్నికలకు ముందు జరిగింది. రకరకాల మలుపులు తిరిగి చివరికి క్లైమాక్స్కు వచ్చింది. సుప్రీంకోర్టు కూడా విచారణ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించింది. ఇప్పుడు ఈ కేసులో సీబీఐ ప్రధాన నిందితులుగా చెబుతున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డిలను వైఎస్ఆర్సీపీ మరో మాట లేకుండా సపోర్ట్ చేస్తోంది. కారణం ఏమిటో తెలియదు కానీ నిజాయితీ నిరూపించుకోవాలని వైఎస్ అవినాష్ రెడ్డికి ప్రభుత్వ పెద్దలు చెప్పడంలేదు.. ఆయన నిజాయితిని నిరూపించడానికి వారే కష్టపడుతున్నారు. ఇది విపక్ష పార్టీకి కలిసి వచ్చింది. అసలు నిందితుల్ని ఎందుకు రక్షిస్తున్నారని ఎదురు దాడి చేస్తోంది. దాన్నే ఎన్నికల ప్రచారాస్త్రం చేస్తామన్నట్లుగా ప్రతిపక్ష నేత చంద్రబాబు చెబుతున్నారు. సీబీఐ దర్యాప్తు.. టీడీపీ చేసే విమర్శలపై వైఎస్ఆర్సీపీ ప్రతీ రోజూ వివరణ ఇచ్చుకోవాల్సి వస్తోంది. ఎదురుదాడి చేయడానికి ఇందులో టీడీపీని ఇబ్బంది పెట్టే విషయాలు లేకపోవడంతో పాటు.. చనిపోయిన వైఎస్ వివేకాపై అవినాష్ రెడ్డి దారుణమైన ఆరోపణలు చేస్తూండటంతో సోషల్ మీడియాలోనూ చర్చనీయాంశం అవుతోంది. మరోవైపు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు వైఎస్ జగన్పై విశాఖ ఎయిర్ పోర్టులో జరిగిన దాడి కేసు దర్యాప్తును ఎన్ఐఏ పూర్తి చేసింది. ఎన్ఐఏ కోర్టులో విచారణ ప్రారంభమయింది. బాధితుడు అయిన సీఎం జగన్ సాక్ష్యం చెప్పడానికి కోర్టుకు వెళ్లడంలేదు. అలాగే ఎన్ఐఏ దర్యాప్తులో తేలిన అంశాలతో గతంలో ఈ ఘటనపై వైఎస్ఆర్సీపీ చేసిన ప్రచారాన్ని టీడీపీ గుర్తు చేస్తోంది. సానుభూతి కోసం జగన్ డ్రామా ఆడారని విమర్శలు చేస్తున్నారు. ఈ కేసు విషయంలో ఎన్ ఐఏ దర్యాప్తు కోరుకుంది వైఎస్ఆర్సీపీనే. ఇప్పుడు ఎన్ఐఏ దర్యాప్తు సరిగ్గా లేదని తాము చెప్పిన కోణాల్లో దర్యాప్తు చేయలేదని .. ఆ దర్యాప్తు సంస్థ తీరును విమర్శిస్తున్నారు. ఇవన్నీ టీడీపీకి అస్త్రాలుగా మారాయి. ప్రజల్లో దేనిపై ఎక్కువ చర్చ జరిగితే దాన్నే ఎన్నికల ఎజెండాగా మార్చాలన్న లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ఉంది.

## జనసేనాని యాక్షన్ ప్లాన్ ఎప్పుడు



విజయవాడ, ఏప్రిల్ 19, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ పెట్టి పదేళ్లు దాటుతుంది. రాజకీయంగా ఆయన అడుగులు ఇంకా ఎక్కువే. కానీ ఆయన ఎప్పుడు ఏం మాట్లాడతారో ఆయనకే తెలియని పరిస్థితి. బొత్తిగా లౌక్యం తెలియని మనిషి. ఎన్నికల్లో గెలవాలన్న కనీస ధ్యాస లేని నేతగానే పవన్ను చూడాల్సి ఉంటుంది. జనసేనాని తెలంగాణ నేతలను వెనకేసుకు రావడానికి చేసిన ప్రయత్నం రాజకీయంగా వికటించే అవకాశముంది. పవన్ రాజకీయమంతా ఆంధ్రప్రదేశ్ లోనే. తెలంగాణలో ఆయన దృష్టి పెట్టడం కూడా తక్కువే. అలాంటిది పవన్ తెలంగాణ మంత్రులను వెనకేసుకు రావడం చర్చనీయాంశమైంది. ఒకరు చెబితే వినిరేకం వ్యక్తి కాదు. అలా అని సోదరుడు చిరంజీవిలాగా సున్నిత మనస్కుడూ కాదు. ఏది పడితే అది.. ఎప్పుడు పడితే అప్పుడు మాట్లాడుతుంటే ఇక రాజకీయాలు ఎలా చేస్తారని జనసైనికులే ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే అయినట్లే అని వారిలో వారు మౌనంగా రోదిస్తూ ఉండి పోవాల్సి వస్తుంది. తెలంగాణ మంత్రి హరీశ్రావు చేసిన వ్యాఖ్యలు ఏం కాంటెస్ట్లో అన్నారో తెలియదు కానీ ఏపీ మంత్రులు చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు పవన్ కల్యాణ్. ఏపీ మంత్రుల్లో ఒక సీదిరి అప్పలరాజు మాత్రమే పరిధి దాటి మాట్లాడారు. అందుకు సీఎంవో కార్యాలయం నుంచి ఆయనకు అక్షింతలు కూడా పడ్డాయి. అప్పలరాజు కామెంట్స్ ఎవరూ స్వాగతించరు. అయితే మిగిలిన మంత్రులు తమ ప్రాంతంపై జరుగుతున్న దాడిపైనే స్పందించారు. దానిపై తప్పు పవన్ ఏం కనిపించిందో ఆయనే చెప్పాలి. కేవలం ఎన్నికల సమయంలోనే ఏపీలో అభివృద్ధిపై మాట్లాడటం తెలంగాణ మంత్రులకు సాధారణమయిపోయిందన్న ఏపీ మంత్రులు చేసిన కామెంట్స్లో తప్పేమిటన్నది అందరూ వేసే ప్రశ్న. నేనున్నానంటూ రావడం పవన్ కల్యాణ్ చేస్తున్న తప్పిదమే అనుకోవాలి. ఆయన నిలకడలేని స్వభావం కూడా రాజకీయంగా ఆయనతో పాటు సహచర నేతలకు, అభిమానులకు, పార్టీ క్యాడర్ను ఇబ్బంది పెడుతుందనే అనుకోవాలి. పవన్ ఎప్పుడు ఏం మాట్లాడతారో తెలియదు. తానే కేసీఆర్ ను తిట్టిపోస్తే అందులో తప్పులేదు. కానీ ఏపీ మంత్రులు తిరిగి ప్రశ్నిస్తే తప్పెలా అవుతుందో చెప్పాలంటూ మంత్రి పేర్ని నేని వేసిన ప్రశ్నకు పవన్ సమాధానం చెప్పగలరా? ఇలా పవన్ రోజురోజుకూ తనంతట ఇమేజ్ను ఏపీలో దిగజార్చుకుంటున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. సీరియస్ గా రాజకీయాలు అన్నా చేయాలి. లేకుంటే మానేయాలి. అంతే తప్ప ఇలా అవగాహన లేని వ్యాఖ్యలు చేస్తూ పార్టీని రాజకీయంగా ఇబ్బందిపెడుతున్నారంటున్నారు ఆయన అభిమానులు. పవన్ కల్యాణ్ ఇంత వరకూ ప్రజల్లోకి రాలేదు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు ఏపీ వచ్చి కొంత హడావిడి చేసి వెళ్లిపోయారు. తర్వాత మామూలే. సినిమా షూటింగ్లు చేసుకోవడంలో తప్పులేదు. ఆయనకు అది వృత్తి. నాలుగు కాదు ఎన్నైనా చేసుకోవచ్చు. కాకుంటే అప్పుడప్పుడు రాజకీయాలు చేస్తే జనం నమ్మకం ఎలా సాధిస్తారన్నది ఆ పార్టీ కార్యకర్తల నుంచి వస్తున్న ప్రశ్న. హైదరాబాద్లో ఉండి ట్వీట్ చేయడం ద్వారానో, వీడియో విడుదల చేయడం ద్వారానో రాజకీయాలు చేయాలనుకుంటే ఆ కాలం కాదిది. ప్రజల్లో నలిగిని వాళ్లనే జనం విశ్వసిస్తారు. తమనేతగా గుర్తిస్తారు. అంతే తప్ప అప్పుడప్పుడు వచ్చి చేసే విమర్శలకు విలువ ఎలా ఉంటుంది. పవన్ కల్యాణ్ నిజాయితీ పరుడే కావచ్చు. నిక్కచ్చిగా ఉంటారని భావించవచ్చు. కానీ అస్సలు రాజకీయం తెలీకపోతే ఎలా అంటూ ఆయన అభిమానులే ముక్కున వేలేసుకుంటున్నారు.

# అభివృద్ధిలో అంతా తడబాటు !

### డబ్బుల పందేరం అభివృద్ధి ఎలా అవుతుంది

### జగన్ ప్రభుత్వ తీరుపై విపక్షాల దాడి

అమరావతి,ఏప్రిల్19 :మూడు రాజధానుల ముచ్చట ఇంకా ముగిసిపోలేదు. విశాఖ ఉక్కుపై కేంద్రాన్ని నిలదీసే ధైర్యం రావడం లేదు. నాగుగేళ్లయినా అమరావతిలో అడుగు పడలేదు. అలాగని మూడు రాజధానులపైనా జగన్ సర్కార్ ముందడుగు వేయడం లేదు. అభివృద్ధి అంటే డబ్బుల పందేరం అన్న కొత్త నిర్వచనం చెప్పిన సిఎం జగన్..కేవలం అధికారం నిలుపుకునే ప్రయత్నంలో మాత్రమే ఉన్నారు. డబ్బులను కాతాల్లో వేస్తూ పోతున్నారు. దీంతో ఎపి ఖజానా దివాళా తీసి జీతాలు ఇవ్వడానికే నానా కష్టాలు పడాల్సి వస్తోంది. ఈ క్రమంలో ఉద్యోగులు కూడా ఆందోళనబాట పట్టారు. రాష్ట్ర విభజన నాటి నుండి రాజధానిని ఎక్కడ నిర్మించాలనే సమస్య మొదలైంది. అమరావతి ఉంటుందా ఉండదా అన్నదానిపై స్పష్టత లేదు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా చేపట్టిన అమరావతిలో అసలు నిర్మాణాలు జరగలేదని, డబ్బు వృధాచేశారని అన్న వాదనలను అధికార వైసిపి నేతలు ముమ్మరం చేశారు. ఇప్పటికీ అమరావతిపై స్పష్టత లేకుండా పాలన సాగిస్తున్నారు. నవ్యాంధ్ర మొదటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నికైన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణం కోసం రైతుల నుండి వేల ఎకరాలు సమీకరించారు. నిర్మాణాలు చేపట్టినా, పూర్తి చేయడంలో తీవ్ర అలసత్వం చూపించారు. దీంతో రాజధాని అన్నది లేకుండా పోయింది. జగన్ అధికారం చేపట్టిన తరవాత ఇంతటి నిర్లక్ష్యపు ప్రభుత్వ విధానాలు ఎక్కడా ఉండవేమో అన్న చందంగా నడిపిస్తున్నారని టిడిపి విమర్శలు గుప్పిస్తోంది. ఆయన పదవి చేపట్టిన నాటి నుండి రాజధానిని తరలి స్తారనే వాదనతోనే కాలం గడుపుతున్నారు. ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ ద్వారా నిబంధనలకు విరుద్ధంగా అమరావతి నిర్మాణాలు జరిగాయని, ప్రాజెక్టులలో అవకతవకలు జరిగాయని ప్రాథమిక నివేదిక తెప్పించుకున్నారు. దీంతో రాజధాని తరలింపు తప్పదని సంకేతాలు పంపించడంతో ఇప్పటికే రాజధాని నిర్మాణాలకు ఖర్చు చేసిన వేలకోట్ల రూపాయలు వృధా అయ్యాయి. భూములు ఇచ్చిన రైతులు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. భూములను అభివృద్ధి చేయకుండా పడావు పెట్టారు. వారికి కూడా ఉపాధి లేకుండా చేశారు. దీనికితోడు రాజధాని నిర్మాణంలోనూ..విధాన ప్రకటనలోనూ కేంద్ర సహకారం అంతంత మాత్రమే. అసలే నిధుల లేమితో కొట్టు మిట్టాడుతున్న రాష్ట్రం మళ్లీ రాజధానిని తరలిస్తే ఎంత నష్టపోతుందో ముఖ్యమంత్రికి తెలియదా అని టిడిపి తదితర విమర్శలు చేస్తున్నాయి. రాజకీయ లబ్ది కోసం తడవకోసారి రాజధాని మార్చుకుంటూ పోతే రాష్ట్రం అథోగతి పాలవుతుందని హెచ్చరిస్తున్నారు. నాలుగేళ్లలో అభివృద్ధి అంటే తెలియకుండా చేశారు. ఎపి ఎంతగా వెనకబడింతో ఆర్థికస్థితిని బట్టి చెప్పవచ్చు. పెట్టుబడులు రాకుండా పోయాయి. నవ్యాంధ్ర ప్రదేశ్ సాధిస్తామని చెబుతున్నా ఎక్కడా అలాంటి ఆనవాళ్లు కానరావడం లేదని టిడిపి విమర్శలకు పదను పెట్టింది. అందుకే అమరావతిలో పెద్దగా పురోగతి కానరాలేదు. అభివృద్ధి అంటే ఆర్థికాభివృద్ధి మాత్రమే అని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జలవనరులు దోహద పడతాయి. గోదావరి నదీ జలాలతో రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయవచ్చు. విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం హడావిడి చేసింది. రూ.33 వేల కోట్లతో చేయవ లసిన పునరావాస పనులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. నూతన ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు వివరించి, పునరావాసంతో సహా ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన పనులు ముందుకు సాగడం లేదు. గోదావరినదీ జలాలను కృష్ణానదికి తరలింపుపై నిపుణులతో, అఖిల పక్షాలతో చర్చించిన తరువాత నిర్ణయాలు చేయాలి. ఉత్తరాంధ్రాలో వంశధార, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టులను పూర్తి చేయాలి. ప్రకాశం జిల్లాకు ప్రాణ ప్రదమైన వెలిగొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. కానీ ఆ దిశగా కార్యాచరణ సాగడం లేదు.

## కోడుమూరు పంచాయతన దేవతల సహిత శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన భారతి సిమెంట్ అధికారులు



కోడుమూరు ప్రతినిధి బుధవారం ఏప్రిల్ 19. విభా రే న్యూస్స్థానిక కోడుమూరు పట్టణములోని పంచాయతన దేవతల సహిత శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణాన్ని భారతి సిమెంట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎం.సి.మల్లా రెడ్డి మరియు భారతి సిమెంట్ టెక్నికల్ హెడ్ ఓబుల్ రెడ్డి భారతి సిమెంట్ కర్నూలు జిల్లా అధికారి ఎస్.ఇక్బాల్ బాషా దేవస్థాన నిర్మాణాన్ని సందర్శించారు.వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎం.సి.మల్లా రెడ్డి నిర్మాణాన్ని ఉద్దేశించి ప్రస్తుత కాలంలో కోడుమూరు గ్రామస్తులంతా ఏకమై 9 కోట్ల రూపాయల వ్యయంతో అద్భుతమైన రాతి కట్టడముతో కూడిన రాతి శిల్పములు తయారు చేస్తూ దేవస్థానాన్ని పునః నిర్మాణము చేయడము ఇప్పటి కాలంలో చాలా అరుదు అని తెలిపి ఆలయ నిర్మాణాన్ని చేస్తున్నటువంటి ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వర రెడ్డి మరియు కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజశేఖర్, వేణు, వెంకటేశ్వర రెడ్డి, గంగాధర్ ఆచారి, కిషోర్, మధు, సందీప్ తదిరదులు పాల్గొన్నారు.

## నేషనల్ యాంటీ కరప్షన్ జాతీయ కార్యదర్శిగా శ్రీమతి రోజా షేక్ మేడం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం వల్ల ఆంధ్ర ప్రదేశ్ ఇంచార్జ్ మధుగుండు ఈరన్న హర్షం..?

**- అవినీతి నిర్మూలనలో మహిళల పాత్ర కీలకం..!**

**- అవినీతి నిర్మూలనకు శంఖారావం పూరించిన రాజేష్ శుక్ల**

ఎమ్మిగనూర్ ( విబారే న్యూస్) ( ఏప్రిల్ 18) నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ రాజేష్ శుక్లా ఆధ్వర్యంలో ముంబై కి చెందిన శ్రీమతి రోజా షేక్ మేడం గారిని జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవముగా ఎన్నుకోవడం పట్ల నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాదిగుండు ఈరన్న హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కార్యదర్శిగా రోజా షేక్ ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం శుభసూచకమన్నారు. ఆమె నిరంతరము పోరాటపటిమతో ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. అవినీతి నిర్మూలనలో తనదైన శైలిలో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక వంటి రాష్ట్రాలలో నిరంతరము సమస్యలపై పోరాడుతున్నారన్నారు. నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆఫ్ ఇండియా పూణేలో జరిగిన జాతీయ కార్యక్రమంలో శ్రీమతి రోజా షేక్ ప్రమాణ స్వీకారం చేయించారు. నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు రాజేష్ శుక్ల అవినీతి నిర్మూలనలో తనదైన శైలిలో అవినీతి నిర్మూలన కొరకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తా ఉన్నారు. భారతదేశం అవినీతిరహిత దేశముగా తీర్చి దిద్దడమే తన ధ్యేయమన్నారు శ్రీమతి రోజా షేక్ జాతీయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జాతీయ అధ్యక్షులకు రాజేష్ శుక్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పూణేలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాదిగుండు ఈరన్న టీంకు ప్రత్యేకంగా సన్మానము చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ మంజునాథ్, ఛాయా విఠోబా, నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్ లో ఈనెల 24వ తేదీన జరిగే రాయలసీమ కర్తవ్య దీక్షను విజయవంతం చేయండి

ఎమ్మిగనూరు ఏప్రిల్ 19 విబారే న్యూస్ పట్టణంలో రూరల్ పోలీస్ లో ఎస్సై నిరంజన్ రెడ్డి చేతుల మీదగా రాయలసీమ కర్తవ్యదీక్ష కరపత్రాలను ఆవిష్కరించారు అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు జి నల్లారెడ్డి యాదవ్ రాయలసీమ విద్యార్థి పోరాట సమితి ఖీఎఖూ ఖాజా ప్రజా సంఘాల నాయకులు నాగన్న ఏసోబు మాట్లాడుతూ రాయలసీమ నీళు ,,నిధులు,నీయామకాలకై ఈనెల 24న రాయలసీమ ఉద్యమ నేత, రాయలసీమ స్టీరింగ్ కమిటీ కన్వీనర్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని ఎస్టీబీసీ కళాశాల మైదానంలో జరిగే రాయలసీమ కర్తవ్యదీక్షను ప్రతి రాయలసీమ బిడ్డ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. అలాగే వారు మాట్లాడుతూ కర్ణాటకలో కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టు వల్ల తుంగభద్రపై ఆధారపడ్డ రాయలసీమ జిల్లాలు పూర్తిగా ఎడారిగా మారే అవకాశం ఉందని ఎల్లెల్సీ, హెచ్ఎల్సీ,ఆర్డీఎస్ కింద ఉన్న రాయలసీమ ఆయకట్టు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉన్నదని కావున తక్షణమే కేంద్ర ప్రభుత్వం అప్పర్ భద్ర ప్రాజెక్టుపై తమ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని, అలాగే సంగమేశ్వరం వద్ద కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఐకానిక్ బ్రిడ్జి స్థానంలో బ్రిడ్జికం బ్యారేజ్ ను నిర్మించాలని, రాయలసీమ లోని పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేయాలని, రాయలసీమ వలసలను నివారించాలని,రైతుల ఆత్మహత్యలను నివారించాలని, పై డిమాండ్లతో జరుగుతున్న రాయలసీమ కర్తవ్యదీక్షను రాయలసీమ ప్రతి పౌరుడు వారి వారి కర్తవ్యం గా భావించి ఉదయం తొమ్మిదిగంటల నుండి సాయంత్రం ఐదుగంటల వరకు జరిగే దీక్షకార్యక్రమంలో పాలుపంచుకోవాలని వారు కోరారు

## కాకినాడలో ఐకాస ధర్నా

కాకినాడ పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరుతూ అమరావతి జె.ఎ.సి. అధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ నిరసన కార్యక్రమం చేపట్టారు. కాకినాడలోని ధర్నా చౌక్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా ఎ.పి. జె.ఎ.సి. అమరావతి రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పాదయాత్ర సమయంలో ఉద్యోగస్తులకు ఎన్నో హామీలు ఇచ్చారని ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సి.పి.ఎస్. రద్దు చేస్తామని అన్నారన్నారు. కానీ ఎక్కడ అమలు చేయలేదని వాపోయారు. 11వ పి.ఆర్.సి. ప్రతిపాదించిన స్కేల్సును బయటపెట్టాలని, పెండింగ్లో ఉన్న 4 డి.ఎ.ల అరియర్స్ను చెల్లించాలని డిమాండ్ చేసారు.

## పాణ్యం లో సీపిఎం ప్రచార భేరి పాదయాత్ర



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 19 విభారె న్యూస్ :-కేంద్రంలోని మోడీ ప్రభుత్వన్ని గద్దె దింపి దేశాన్ని కాపాడుకుందాం.. అంటూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం నాడు మండల కేంద్రమైన పాణ్యం బస్టాండ్ ఏరియా లో ప్రచార బేరి పాదయాత్ర నిర్వహించారు. ప్రజా వ్యతిరేక నిరంకుశ. కు సిపిఎం ప్రచార బేరి....... కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు. ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక వినాదాలను నిరసిస్తూ. సిపిఎం జాతీయ కమిటీ పిలుపుమేరకు. మండల కేంద్రమైన. పాణ్యం బస్టాండ్ ఏరియాలో గడపగడపకు షాపులు తిరిగి ప్రచారం కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు .ఈ ప్రచార బేరిలో సిపిఎం మండల నాయకులు. కే భాస్కర్. కేజే శ్రీనివాసరావు. దేవరాజు. బత్తిని ప్రతాప్. చంద్రబాబు. తదితరులు మాట్లాడుతూ. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదానే అంబానీ లాంటి బడా కార్పొరేటర్లకు ఊడిగం చేస్తూ .మన అందరి ఉమ్మడి సంపదగా ఉన్న బ్యాంకుల్ని. రైల్వే ని పరిశ్రమల్ని .ఓడరేవుల్ని .విద్యుత్ ప్రాజెక్టులను అక్రమంగా కట్టబెట్టి. పేద ప్రజలపై పెట్రోల్. డీజిల్. గ్యాస్. లాంటివి పెంచుకుంటూ పోయి మన జీవితాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయం గురించి కరపత్రాల ద్వారా వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో హమాలి. కార్మికులు నాగరాజు. వెంకట్ .చంద్ర .తదితరులు పాల్గొన్నారు.

## పోర్న్ వీడియో లింకులను ఓపెన్ చేయవద్దు

**--. నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె. రఘువీర్ రెడ్డి.**



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 19 విభారె న్యూస్:-నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి గారు సైబర్ నేరాల పట్ల , సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమతంగా ఉండాలని క్రింది సూచనలు,ప్రస్తుతం సైబర్ నేరగాళ్ల ప్రజలను ఎలా మోసం చేస్తున్నారని ప్రజలకు తెలియజేస్తూ అప్రమతంగా ఉండాలని తెలియజేశారు. ప్రస్తుతం టెక్నాలజీ అరచేతిలోకి రావడంతో ఆన్లైన్ కార్యకలపాలు విపరీతంగా పెరిగిపోయాయి. అదే స్థాయిలో సైబర్ నేరాల సంఖ్య అధికమవుతూ వస్తోంది. సైబర్ నేరగాళ్లు కొన్ని పద్ధతులను ఉపయోగించి యూజర్లను మోసం చేస్తున్నారు. వీడియో కాల్ ఫ్రాడ్, సోషల్ మీడియా యప్ ల ద్వారా అందమైన యువతుల ఫోటోలు,పేర్లతో ప్రొఫైల్ క్రియేట్ చేసి వాటిని సోషల్ మీడియా ఖాతాలో ఉంచడం ద్వారా పలువురిని ట్రాప్ చేసి పరిచయం పెంచుకుంటారు.అనంతరం వీడియో కాల్ చేసి తద్వారా ఆ వీడియో కాల్ రికార్డింగ్స్ మరియు స్క్రీన్ షాట్ ఫొటోస్ ని మీకు పంపించి వినియోగదారులకు వల వేసి అందినకాడికి దోచుకుంటున్నారు. సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయి? వీటి నుంచి తప్పించుకోవడానికి ప్రతి ఒక్కరు జాగ్రతలు తీసుకోవాలని .ప్రస్తుతం జరుగుతున్న నేరాలలో ఇది కూడా ఒకటి ముఖ్యంగా సోషల్ మీడియా యప్ ల ద్వారా అనగా వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్, ట్విట్టర్ మరియు ఇతర యాప్ ల ద్వారా అందమైన యువతుల ఫోటోలు,పేర్లతో ప్రొఫైల్ క్రియేట్ చేసి వాటిని సోషల్ మీడియా ఖాతాలో ఉంచడం ద్వారా పలువురిని ట్రాప్ చేసి పరిచయం పెంచుకుంటారు.అనంతరం వీడియో కాల్ చేసి తద్వారా ఆ వీడియో కాల్ రికార్డింగ్స్ మరియు స్క్రీన్ షాట్ ఫొటోస్ ని మీకు పంపించి ఇవే ఫోటోలను మీ ఇంట్లో వాళ్లకి పంపిస్తాము అని మానసిక వేదనకు గురిచేస్తారు. ఈ విషయాన్ని ఎవరితోనో పంచుకోలేక మనోవేదనకు గురయ్యే అవకాశం ఉంది. కావున జాగ్రత్తగా ఉండండి. అంతేకాక మీకు తెలియని నంబర్ల నుంచి వాట్సాప్,ఇంస్టాగ్రామ్, టెలిగ్రామ్ ,ఫేస్బుక్ ,మరియు ఏ ఇతర సోషల్ మీడియా యాప్ ల ద్వారా వీడియో కాల్ గాని వచ్చినట్లయితే మీరు ఆ కాల్ ని లిఫ్ట్ చేయకండి. ఎందుకనగా వీడియో కాల్ చేయడం ద్వారా అవతల వ్యక్తి మిమ్మల్ని రెచ్చగొట్టే విధంగా గురిచేసి వాటిని రికార్డ్ చేసి లేదా స్క్రీన్ షాట్ తీసుకొని వెంటనే కాల్ కట్ చేసి మళ్ళీ తిరిగి కాల్ చేసి గాని లేదా మరొక నెంబర్ నుండి మీకు కాల్ చేసి మిమ్మల్ని బెదిరింపులకు గురి చేయవచ్చు తద్వారా మీ యొక్క వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి మిమ్మల్ని బెదిరింపులకు గురిచేసి మానసిక వేదనకు గురి చేసి మీ వద్ద నుండి డబ్బులు కాజేసే ప్రయత్నం చేస్తారు. కావున తెలియని నెంబర్ నుంచి వచ్చిన వీడియో కాల్స్ ని లిఫ్ట్ చేయకుండా ఉండటం మంచిది.ఒకవేళ ఇలాంటి వాటికి గురైన వారు వెంటనే పోలీసులను సంప్రదించండి.అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచి భాదితులకు న్యాయం చేసే విదంగా పోలీసు వారు చర్యలు తెసుకుంటారు. కావున అపరిచుతుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్తులు అంగీకరించవద్దు.మీరు పనిచేసే కార్యాలయ వివరాలు ,వృత్తి పరమైన అంశాలు సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవద్దు.సోషల్ మీడియా ఖాతాల్లో వచ్చే పోర్న్ వీడియో లింక్ లను ఓపెన్ చేయవద్దని సూచించారు. ఒకవేళ ఎవరైనా పైన తెలిపిన సైబర్ నేరాలకు గురికాబడి ఉంటే మీరు వెంటనే 1930 కి కాల్ చేసి 24 గంటల లోపల ఫిర్యాదు చేయండి. లేదా మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి గానీ మీరు ఫిర్యాదు చేసిన మీ వివరాలు గొప్పంగా ఉంచడం జరుగుతుంది.కావున అపరిచుతుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్తులు అంగీకరించవద్దు.మీరు పనిచేసే కార్యాలయ వివరాలు ,వృత్తి పరమైన అంశాలు సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవద్దు.సోషల్ మీడియా ఖాతాల్లో వచ్చే పోర్న్ వీడియో లింక్ లను ఓపెన్ చేయవద్దని తెలిపారు. .

## నంద్యాల లో ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి 82మసీదులలో ఇఫ్తార్ విందు...



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 19 విభారె న్యూస్ :-ఈనెల 12వ తేది నుండి 17 వ తేది వరకు వారం రోజులలో నంద్యాల పట్టణం లోని 82 మసీదు లలో ముస్లిం సోదరులకు శిల్ప సేవ సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేసారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరికీ ఇఫ్తార్ విందును అందించిన ఎమ్మెల్యేకు పట్టణంలోని మసీదులకు చెందిన ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ అల్లా ఆశీస్సులు ఎమ్మెల్యేపై, కుటుంబ సభ్యులపై ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు ముస్లిం మత పెద్ద రసూల్ ఆజాద్ మాట్లాడుతూ... ప్రపంచ మానవాళికి భగవంతుడు ప్రసాదించిన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఏర్పాటు చేయడం ఇది ఒక భగవత్ కార్యక్రమం అన్నారు. పట్టణంలోని 82 మసీదులలో వేలాదిమంది ముస్లిం సోదరులకు ఇఫ్తార్ దావత్ అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి నాయకుల సంయుక్త సహకారంతో పవిత్ర కార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రంజాన్ మాసంలో ఉపవాసం లేని వారు ఒకరికి ఇఫ్తార్ ఇవ్వాలనేది ఉందని, అలాంటిది వేలాదిమంది ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఎమ్మెల్యేకు వేలాది మంది ఉపవాసంలో ఉన్న వారి యొక్క శుభాలు కలగాలని ఆ అల్లా దీవెనలు ఎమ్మెల్యే పై, కుటుంబ సభ్యులపై ఉండాలని, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఆయా మసీదుల మత పెద్దలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించండి

**---ఈఓఆర్డీలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్**



నంద్యాల మా ప్రతినిధి , ఏప్రిల్ 19:-విభారె న్యూస్ :-జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం అధ్వాన పరిస్థితిలో వుందని ఈఓఆర్డీలు, పంచాయతీ సెక్రెటరీలు ప్రత్యేక దృష్టి సారించి మెరుగుపరచకపోతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పరిశుద్ధ మెరుగుదల పారిశుధ్య మెరుగుదల, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల వినియోగంపై ఈవోఆర్డీలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, డ్వామా ఏపీడి తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో మురుగు, చెత్తాచెదారం అధ్వాన రీతిలో ఉన్నట్లు ప్రతిరోజు పత్రికల్లో వస్తున్నప్పటికీ సంబంధిత ఈవోఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలు ఏమాత్రం శ్రద్ధ చూపక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈవో ఆర్డీలు పనితీరు మెరుగుపరుచుకుని పారిశుద్ధ్య చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగుపరచకపోతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా పైప్ లైన్, మోటార్ మరమ్మతుల పనులు చేపట్టాలన్నారు. చేతి పంపుల రిపేర్లు చేయడంతో పాటు బోర్లకు డీపనింగ్, ఫ్లెషింగ్ పనులు ఎప్పటికప్పుడు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈవోఆర్డీలు పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించి పారిశుద్ధ మెరుగుదలపై పటిష్ట ప్రణాళిక రూపొందించి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రతిరోజు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి పారిశుధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని ఈఓఆర్డిలను ఆదేశించారు. స్పందన సమస్యల అసంతృప్తిపై కారణాలను అన్వేషించి తిరిగి పునరావృతం కాకుండా ప్రజలు సంతృప్తి చెందేలా స్పందన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## దళితులు జగనన్నను ఎందుకు నమ్మాలి........

**దళితాభ్యుదయం తెలుగు దేశం తోనే సాధ్యం.........**

**శ్రీశైలం నియోజక వర్గం తెలుగు దేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి నాగరత్నం...**



ఆత్మకూరు ఏప్రిల్ 19 విభారే న్యూస్,..నాలుగేళ్ల జగనన్న పాలనలో దళితుల పై హత్యలు,అత్యాచారాలు,దళిత భూముల కబ్జా లు తప్ప ఒరిగింది ఏమి లేదని దళితులు జగనన్నను ఎందుకు నమ్మాలి శ్రీశైలం నియోజక వర్గం తెలుగు దేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి నాగరత్నం ప్రశ్నించారు.డాక్టర్ సుధాకర్ హత్య మొదలుకొని నేడు అచ్చన్న హత్య వరకు 9 మంది దళిత బిడ్డలను వైసిపి ప్రభుత్వం బలి తీసుకుంది. సుమారు 50 వేల కోట్లు రూపాయల ఎస్సీ నిధులను దారి మళ్లించి దళితులకు మొండి చెయ్యి చూపించారని,ఒక్క రూపాయి కూడా దళిత కాలనీల అభివృద్ధి కోసం నిధులు కేటాయించిన దాఖలాలు లేవని అన్నారు. జగనన్న సి ఎం కావడం కోసం దళిత యువకుడి శ్రీను తో కోడి కత్తి డ్రామా ఆడించి నాలుగేళ్లుగా జైలు పాలు చేసిన జగన్ మోహన్ రెడ్డి ని దళితులు నమ్మే స్థితిలో లేరని అన్నారు.దళిత అభ్యుదయం తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడి తోనే సాధ్యం దళితుల సంక్షేమం కోసం తెలుగు దేశం 28 సంక్షేమ పథకాలను అమలు చేసి ఆర్థికంగా బలోపేతం చేశారని తెలిపారు.శ్రీశైలం నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హయాంలో దళితకాలనీలలో అభివృద్ధి జరిగిందనీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని తెలిపారు.అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని పథకం ద్వారా దళితులు ఉన్నత విద్య ను అందించిన ఘనత బుడ్డా రాజశేఖర్ రెడ్డి కే దక్కిందని పేర్కొన్నారు. పక్క గృహాలు వృద్ధాప్య వితంతు వివాహాలకు బుడ్డా రాజశేఖర్ రెడ్డి సేవలను దళితులు మరువలేని తెలిపారు.దళితులారా మన అన్న తమ్ములను చంపి వేసిన వైసిపి నీ ఓడించి గుణ పాఠం చెప్పాలంటే అది తెలుగు దేశం పార్టీ తోనే సాధ్యం అని చెప్పారు

## అహోబిలం లో ముగిసిన వసంతోత్సవాలు



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 19 విభారె న్యూస్ :- ఆళ్ళగడ్డ మండలం అహోబిలంలో లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో వసంతోత్సవాలు మూడు రోజుల పాటు వైభవంగా జరిగాయి. ఆలయ ఆవరణలోని వసంతోత్సవాల మండపంలో ప్రహ్లాద వరద స్వామి శ్రీదేవి భూదేవి అమ్మ వార్లను కొలువు ఉంచి పంచామృతం తో అభిషేకించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు ధర్శనం కల్పించారు. ఆలయ ప్రదాన అర్చకులు కిడాంబి వేను గోపాల్. మఠం జీపిఏ సంపత్. ఆలయ ప్రత్యేక అధికారి శివ ప్రసాద్. కూరగాయల వితరణ చేస్తున్న మార్కెట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా .నిరంకుశ .పాలనకు వ్యతిరేకంగా ఆరవ రోజు ప్రచార బేరి-----సీపీఐ. సీపిఎం

నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 19 విభారె న్యూస్ :-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ.సిపిఎం .జాతీయ సమితి పిలుపుమేరకు నంద్యాలలో ఆరవ రోజు బైర్మల్ వీధి .అమ్మవారి శాల.రోజా కుంట .ఏరియాలలో గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్.సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు.తెలిపారు. ఈ ప్రచార బేరి కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు.సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న.సిఐటియు పట్టణ కార్యదర్శి గౌస్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ధనుంజయ్ సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్.ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి.సిఐటియు నాయకులు వెంకట లింగం.ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి విష్ణు.ఎస్ ఎఫ్ ఐ డివైఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్.శివ .పాల్గొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై అనేక భారాలు వేస్తూ లాభాల బాటలో నడుస్తున్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వారికి దారాదత్తం చేస్తూ మన రాష్ట్రంలో గుండెకాయ లాంటి విశాఖ ఉక్కును కూడా ప్రైవేటు వారికి అప్పనంగా అప్పజెప్పి ప్రయత్నం జరుగుతుంది అదేవిధంగా మన రాష్ట్రానికి విభజన సమయంలో ఇచ్చిన హామీలు ఏమాత్రం నెరవేర్చకుండా మన రాష్ట్ర ప్రజలను మోసం చేసింది మన రాష్ట్ర ప్రభుత్వం కూడా విచ్చలవిడిగా పన్నుల మీద పన్నులు వేస్తూ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుంది ఈ సమస్యలన్నిటిని ప్రజల దగ్గరికి తీసుకుపోయి మనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయం గురించి వివరించడం జరుగుతుంది. ఈ పాదయాత్రలో 50 మంది సిపిఐ సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**